AOUA 1033108

శ్రీకపిలేశ్వరపురాధినాయక ప్రకటితము.

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R NARLA
D.P.R.I.
Acc. No.
10,007

# సుగ్రీవవిజయము.

DR. B.R AMBEDKAR OPEN UNIVERSITY
UNIVERSITY - LIBRARY
N10007

894.8272
R.V.D

ప్రథమముద్రణము ౧౦౦౦

౫,౦౩౬ ప్రమాది జ్యేష్ఠ బ ౧౦ సోమవారము.

# సుగ్రీవవిజయము.

(యక్షగానము)

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R NARLA
D.P.R.I.
Acc. No.
10007

కవి

కందుకూరి రుద్రకవి

కృతము.

వెల 0-4-0.

౧౦౦
111

పీఠిక :

శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు.

ముద్రాశాల :

కాకినాడముద్రణాలయము,

కాకినాడ.

# విజ్ఞాపనము.

అముద్రితప్రాచీనాంధ్రప్రబంధములను, ఇంపయిన వానిని, గొన్నింటినేని, ప్రకటింపవలయునను కుతూహలముతో రాధామాధవ మను పద్యకావ్యమును ఇదివరలో ముద్రింపించి ప్రచురించియున్నాఁడను. ఇది రెండవది. నిరంకుశోపాఖ్యాన మను ప్రబంధరాజమును రచించిన కందుకూరి రుద్రయకవి యీకృతికి కర్త. ఇది యక్షగానములలో నుత్తమమైనది.

యక్షగానముల పుట్టుపూర్వోత్తరములను, వాని ప్రాశస్త్యమును విశదీకరించుచు, ఈగ్రంథమునకు, పీఠిక వ్రాసి యొసంగిన బ్రహ్మశ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారి కెంతయుఁ గృతజ్ఞుఁడను.

కృత్రిమమణులయందే కాని, నిజరత్నములయం దాదరము తక్కువయయిన యిక్కాలమున ప్రశస్తప్రబంధములను బ్రకటించుట కష్టమగుటయేగాక, నిష్ప్రయోజనమేమో యని కూడ తోఁచుచుండును.

రసగ్రహణ పారీణులు కొలదిమంది యానందించినను, జాలునను నుద్దేశముతోడను, నిజరత్నముల కెప్పుడయినను

ఆదరము లభింపక పోదను నాశతోను, ఇంకను గొన్ని పొత్తములను ఆంధ్రపాఠకలోకమున కందింపవలయునని యే యత్నించుచు నాయుద్యమమునకు జేయూతనొసంగ భగవంతుని పాఠకలోకమును వేఁడుకొనుచున్నాఁడను.

| | |
|---|---|
| కపిలేశ్వరపురము,<br>ప్రమాధి, ఆషాఢ<br>మాస ప్రథమదివసము | శ్రీ బలుసు బుచ్చిసర్వారాయుఁడు<br>జమీందారు. |

1

# పీఠిక.

## మధురకవితలు.

ప్రాచీనాంధ్రలక్షణకర్తలు తెలుఁగుఁగవిత్వమును 'ఆశు, మధుర, చిత్ర, విస్తరము' లనుపేళ్లఁ జతుర్విధముల విభజించిరి. యక్షగానాదు లందులో మధురకవిత్వమునఁ జేరును.

"మధురకవిత్వంబన్నది నాటకాలంకారంబులు, కళికోత్కళికలు, విభక్త్యధిదేవతోదాహరణములు, సప్తతాళనటనలు, నట్టోట్లు, గీతప్రబంధంబులు, చతుర్భద్రికాష్టభద్రికలు, బిరుదావళి, నామావళి, భోగావళి, రంగఘోష, జయఘోష, త్యాగఘోష, చతురుత్తరసంఘటనలు, యక్షగానంబునవెలయు పదంబులు, దరువులు, సేలలు, ధవళంబులు, మంగళహారతులు, శోభనంబులు, నుయ్యాలజోలలు, జక్కులరేకుపదంబులు, చందమామసుద్దులు, అష్టకంబులు, ఏకపదద్విపదత్రిపద చతుష్పదాష్టపదలు నివి యాదిగాఁగల్గు నన్నియు."

— లక్షణదీపిక.

మధురకవితలు ప్రాయికముగా భాష, భావము, ఛందము దేసిగా నుండుటచే సంగీతసంస్కారము గలిగిన సామాన్యజనుల నాలుకలమీఁద నాట్యమాడుచవిగా నుండును, గాన

తొలుత నవియంతగా లిపికెక్కకపోయెను. సంస్కృతప్రాయా రచనలుగల చిత్రవిస్తరకవితల ప్రాబల్యమునఁ గూడ వానికి సత్కవితలలోఁ బరిగణన మంతగా లేకపోయెను. ఇటీవల కవులుగా పురాణప్రబంధరచయితలే పరిగణింపఁబడుచుండిరి గాని మధురకవితారచయితలు లెక్కకెక్కకున్నారు. ఆంధ్రవాఙ్మయవృక్షమున ముఖ్యమయిన మధురకవితాశాఖ యిందాఁక సుపరిశీలనము లేకయే యున్నది. ఇక్కడ నాకిప్పుడు దేసి నాటకము లనఁదగిన యక్షగాన రచనముల ప్రశంసయే ప్రసక్తమగుటచే వాని పుట్టుపూర్వోత్తరములఁ గూర్చి మాత్రమే నాకుఁగోచరించిన విషయములఁగొన్నింటి వివరింతును.

## దేశిదృశ్యరచనలు.

యక్షగానము లన్న పేరుగల దృశ్యరచనములు నన్నయాదుల కాలమున నున్నవనుటకుఁ బ్రబలాధారములు గానరావు; కాని యానాఁడేవో కొన్ని దేశిదృశ్య రచనము లున్నవని మాత్రము గుర్తింపనగును. నన్నయ కిన్నూఱేండ్లకుఁ దర్వాత నున్న పాల్కురికి సోమనాథుఁ డిట్లు చెప్పినాఁడు:

"భ్రమరులు జాళెముల్ బయనముల్ మెఱసి
రమణఁ బంచాంగపేరణి యాడువారు
ప్రమథపురాతన పటుచరిత్రములు
క్రమమొంద బహునాటకము లాడువారు
లలితాంగ రసకళాలంకారరేఖ

లలవడ బహురూప మాడెడువారు

*    *    *    *

అమరాంగనలు దివి నాడెడు మాడ్కి
నమరంగ గడలపై నాడెడువారు
ఆవియద్గతి యక్షులాడెడు నట్టి
భావన మ్రోకులపై నాడువారు
భారతాది కథలు చీరమఱుఁగుల
నారంగ బొమ్మల నాడించువారు
కడు నద్భుతంబుగఁ గంభసూత్రంబు
లడరంగ బొమ్మల నాడించువారు
నాదట గంధర్వ యక్షవిద్యాధ
రాదులై పాత్రల నాడించువారు

పర్వతపరికరణము—పండితారాధ్యచరిత్రము.

పై ద్విపదలందు, నేఁటివీధినాటకములు, దొమ్మరాట లు, తోలుబొమ్మలాటలు మొదలగునవి పేర్కొనఁబడినవి. ఇట్టి సంప్రదాయములు వీనిఁ బేర్కొన్న సోమనాథుని కిన్నూ ఱేండ్ల పూర్వకాలమునఁగూడ నుండుట సంభావ్యమే. తెలుఁగు నకు సాటిభాషలగు ద్రవిడ కర్ణాటభాషల పద్ధతులను బట్టియుఁ దెలుఁగులో నిప్పు డుపలభ్యమానము లగుచున్న కొన్నిప్రాచీన దృశ్యరచనములతీరులను బట్టియు, ద్రావిడభాషా సామాన్యము గాఁ దొలుత వెలసిన నాటకరచనలస్వరూపము కొంత గుర్తింప వచ్చును.

## కురవంజి [1]

తొలుత ద్రావిడభాషలలో వెలసిన దృశ్యరచనములు కురవంజు లనఁబడునవి. ఆంధ్రకర్ణాట ద్రవిడదేశముల యరణ్యములలో వసించు నాటవికులు, చెంచులు, కురవలు (క్రోవ, కోయ) అనువారు. అందు కురవజాతివారి యంజె=అడుగు (నృత్యవిశేషము)కురవంజె యనఁబడెను. చిందు, గంతు,గొండ్లి, అంజె, అంగ-ఇత్యాదులు నృత్యవిశేషములు. ఆంధ్రదేశమున బహుకాలమున నుండి శివక్షేత్రములగు శ్రీశైలము ఇంద్రకీలనగము (బెజవాడకొండ) మొదలగు పర్వతముల మీఁదను, నృసింహక్షేత్రములగు వేదాద్రులు (పెక్కు లున్నవి. మంగళాద్రి, సింహాద్రి, గరుడాద్రి, మాల్యాద్రి,

---

1. వాల్విచి గుజ్జరి విల్వేడు (?) దండలా
స్యము కందుకక్రీడ యాల్లికయును
కొరవంజి (జె) శుభలీల గుజరాతి దేసి చా
పదము జక్కిణి దురుపదము మదన
పదదొత్యమును జోగిపదచాళి శారదా
సామ్రాజ్యమును జిందు సవతిమచ్చ
రంబులు నాట్యకదంబంబు మొదలైన
నాట్యముల్ హావణించు నవరసజ్ఞు

(విజయరాఘవనృపాలుని ప్రహ్లాదచరిత్ర—యక్షగానము) ఇందు 'కొరవంజి' నృత్యవిశేషముగా నే పేర్కొనఁబడినది.

2. కురవంజి, కురవ + అంజె (అంజ, అంజె, అంజియరూపాంతరములు) కురవంజియు కురవంజెల నుండి కురవంజి అనురూప మేర్పడి యుండవచ్చును.

వెంకటాద్రి,) మొదలగు పర్వతములమీఁదను వర్షోత్సవములు (యాత్రలు, జాత్రలు, జాతరలు) జరుగునప్పు డక్కడికి నాగరక ప్రజలు చేరుచుండువారు. వారి వినోదమునకై యక్కడి యాటవికులు, రాత్రులందు నృత్యవిశేషములు నెఱపి ధనార్జనము చేయుచుండువారు. అక్కడక్కడి కొరవజాతుల వారుచేయునృత్యములు కొరవంజు లనఁబడెను. కొరవంజె యన్న పేరు తొలుత వారి నృత్యమునకును, పిదప నృత్యవిశిష్టమయిన వారి చిన్నిచిన్ని గేయరచనలకును, నాపై కురవజాతివారికిని, గూడఁబేరైనది. కురవజాతివారు తొలుతచేయునృత్య విశేషము కాలక్రమమున నాయాపర్వతప్రదేశముల స్థలమాహాత్మ్యకథల తోను, శివవిష్ణులీలా కథలతోను మిళితములయి గేయ విశిష్ట నాట్యరూపములను బడసెను. అపుడు, మాయాకిరాత వేషులగు పార్వతీశివుల కథలతోనున్న కిరాతార్జునీయము, నృసింహస్వామి చెంచీతను బెండ్లాడు స్థలమాహాత్మ్య కథలు (చెంచీతకథ) కురవంజులుగావెలసెను. ఇట్లువెలసిన యాదృశ్య రచనములు తొలుత నత్యల్పముగా గేయభాగములును విశేష ముగా నృత్యమును గలవైయుండెను. అవి సింగి, సింగఁడు- అని యిద్దఱు పాత్రములు గలవై సంస్కృతవీథీ నాటకములఁబోలి యున్నవి. సింగి, సింగఁడు సంస్కృత నాటకములలోని నటీనటు లవలె నాలుమగండ్రు. వీరిద్దఱే కథాపాత్రము లగుచుందురు. కొన్నింట కథాసంధాయకుఁడు- సంధివచనములఁ జెప్పువాఁడు

విదూషకుఁ డనఁదగినవాఁడు- మూఁడవపాత్రము - కోణంగి యనువాఁడు- (పిదప చోడిగాఁడు) కాన నగును. కోణంగి సంస్కృత నాటకములలోని విదూషకస్థానీయుఁడగుట స్పష్ట ముగా గానవచ్చును. సంస్కృతనాటకములలోని ధ్రువా గానమే కురవంజులలో దరు వనఁబడెను. దేశిరచనలలోనుండి సింగి, సింగఁడు, కోణంగి, దరువు అనునవి నటీనటులుగను విదూషకుఁడుగను ధ్రువగను సంస్కృత నాటకములఁ జేరె నేమోయనికూడ యోజింపఁదగినట్టున్నది. ఎంతోకాలమిట్లు కొండపట్టులందు సాఁగుచుఁ బెంపొందిన గేయనృత్య సందర్భ ములు నగరములకు గూడఁ గ్రమముగా వ్యాపించినవి. చెంచు లు, కురవలు అడవులనుండి పులిగోళ్లు అడవిపందికోఱలు, అడ విపండ్లు, వెదురుబియ్యము, వెదురుబెత్తములు, పిల్లనగ్రోవులు, సూదంటురాళ్లు, ఓషధులు, తేనె మొదలగు నాటవికవస్తువు లను నగరములకు గొనివచ్చి అమ్ముచు నప్పుడప్పుడు తమగేయ నృత్యవిశేషములను నగరములందును, పల్లెలందును బ్రయో గించుటచే నవి నాగరికదేశములందును వ్యాపించెను.

### యక్షగానములు

ఇట్లు నగరములందు నభిరుచిగొల్పిన యాగేయవిశిష్టనృ త్యదృశ్యములు, జక్కులవారు (యక్షులు, కళావంతులు) తర్వా త నగరములందును బ్రయోగింపఁజొచ్చిరి. వీరి ప్రయోగము లందు దృశ్యమయిన నృత్యాభినయములతోపాటుగా నధికము

గా గేయ వచనరూపమైన శ్రవ్యరచనముగూడఁ జేరెను. కురవంజులకంటె యక్షగానములు పర్యాప్తముగా శ్రవ్యములగు కవిరచనములు గలవి. వీరిరచనములలో బహువిధములగు పురాణకథ లెల్లఁజేరినవి. కురవంజులలోని సింగి, సింగఁడు పాత్రలు మాటి రామ నల హరిశ్చంద్ర సీతా దమయంతీ చంద్రమత్యాది పాత్రలు వచ్చినవి. కాని వీనిలో నాటవికరచనాసంస్కారసూచకముగా, 'ఎఱుకతసాని' పాత్రము వెలసినది. కురవంజులలోని దేసిరచనలకంటె నత్యధికముగా వీనిలో దేసిచ్ఛందోబద్ధములగు గేయరచనలు ప్రబలినవి. రాజసభలలో, దేవోత్సవములలో, ఊరెజాత్రలలో యక్షగంధర్వాదివేషములధరించి [1]వేశ్యలు ప్రదర్శించునవి గావునను, నృత్యధర్మములకంటె గేయధర్మములధికముగాఁ గలవి కావునను నివి యక్షగానము లనఁబడెను. కళావంతులలో నొకతెగకు నేఁడు జక్కులవారను పేరుగలదు.

---

1. శ్రీనాథుఁడు భీమఖండమున దాక్షారామభీమేశ్వర మహోత్సవసమయములందు సానులు (వేశ్యలు) వేషములు వేసికొని నాటకములాడుట నిట్లు వర్ణించెను.

సీ. విరులదండలతోడి వేణికాభారంబు
పొంకంబు పిఱుఁదుల బొరలియాడ
మణి తులాకోటి కోమల ఝుణత్కారంబు
రవలి మట్టెలమ్రోత యవఘళింపఁ
గుదురునిండిన చిన్న గుబ్బచన్నులమీఁద
ముత్యాలత్రిసరంబు మురువుఁజూప

యక్షాది వేషముల ధరించి నృత్యగాన ప్రదర్శనములను గావించు టచేతనే వారి కాపేరు వచ్చియుండవచ్చును. శ్రీనాథుఁడు క్రీడాభిరామమున జక్కులవారిని గూర్చి కొంత ప్రశంస నెఱపినాఁడు.

సీ. కోణాగ్ర సంఘర్ష ఘుమఘుమధ్వని తార
కంఠస్వరంబుతో గారవింప
మసిబొగ్గు బోనాన నసలుకొల్పినకన్ను
కొడుపుచేఁ దాటించు నెడప దడప
శ్రుతికి నుత్కర్షంబుఁ జూపంగ వలయుచోఁ
జెవిత్రాడు బిగియించు జీవగఱ్ఱ
గల్కు గిల్కున మ్రోయు కింకిణీ గుచ్ఛంబు
తాళమానంబుతో మేళవింప

---

వలమానతాటంక వజ్రాంకురచ్ఛాయ
లేఁత వెన్నెలఁ బుక్కిలించియుమియ
సాని యీశానియై మహోత్సవమునందుఁ
గేల నవచంద్ర కాంతపు గిన్నెపూని
వీథి భిక్షాటనమొనర్చు వేళఁజేయు
మరులునృత్యంబు జగముల మరులు కొలుపు. ఆ. ౧. ౧౦౯.

వ. మహోత్సవమండపమునందుఁ బేరోలగంబుండి, కుండలీదండలాసక ప్రేరణీ ప్రేంకణసింధుకందక ధమాళి చేల మత్తల్లీ హల్లీసకాది నృత్యంబు లవలోకించుచు. ఆ. ౧. ౧౧౭.

శ్రీనాథునికాలముననే దేవోత్సవాదులయందు వేశ్యలు వేషములు కట్టి నాటకములప్రదర్శించు సంప్రదాయము ప్రబలినది.

రాగమునసుండి లంఘించు రాగమునకు
నురుమ యూరుద్వయంబుపై నొ త్తిగిల్ల
కామవల్లీమహాలక్ష్మి కైటభారి
వలపు వాడుచువచ్చె జక్కులపు రంధ్రి.

అప్పకవి యక్షగాన లక్షణము నిట్లు చెప్పినాఁడు:-

సీ. తుద నేడులఘువులు తొలఁగించి చదివినఁ
త్రిపుటకు వృషభగతిపదయుగము
లలిఁ గడపల నొక్కలఘువు మాసిన జంపె
మను ద్విరదగతిసమపదయుగము
గురుతగు రచ్చెరకుఁ దురగవల్గనా
హ్వయ మేకతాళి యూమధురగతికి (?)
నంఘ్రి కిర్వదినాలు గటతాళమున మాత్ర
లోలి విశ్రాంతి పద్మాలుగింటఁ
దెలియ నర్థంబు నర్థచంద్రికలు వీలు
యక్షగానప్రబంధంబు లతుకవచ్చు
రగడభేదంబు లివియండ్రు రసఁ గవీంద్రు
లవిత నిజసేవకస్తోమ, యబ్ధిధామ.

పై పద్యమునుబట్టి చూడఁగా యక్షగానములందలి ప్రధానగేయరచనములు దేశిరచనలగు రగడలలోఁ గొంతమార్పు జరిపి- త్రిపుట, జంపె, ఏక, అట, అను తాళముల కనుగుణముగాఁ గల్పింపఁబడినవిగాఁ గానవచ్చును. అప్పకవి రగడవికారరచ

సములను తాళములపేరనే పేర్కొనెనుగానివానికిపేరులు వేఱ తెలుపలేదు. అప్పకవి పేర్కొన్న యీరచనములే కాక యక్షగానములలో నింకను ననేకవిధములయిన దేశిరచనములు చేరినవి. ఏలలు, జోలలు, సువ్వాలలు, ఆరతులు, ధవళములు, చందమామ సుద్దులు, వెన్నెలపదములు, విరాళిపదములు తుమ్మెదపదములు గొబ్బిపదములు, కోవెలపదములు, చిలుకపదములు, అల్లోనేరెళ్ళు, సీస- కందార్థములు, త్రిభంగులు ద్విపదలు, త్రిపదలు, చౌపదలు, షట్పదలు, మంజరులు, జక్కులరేకులు - మొదలగునవి___

యక్షగానము లిట్లు వెలసినను ప్రాచీనములయిన కురవంజిరచనములును యక్షగానరచనావిధానసంకలితములై ఈకాలమున గూడఁ గొన్నిసాఁగుచునే వచ్చినవి. దేవోత్సవ రాజాస్థానాదులం దిట్లు వేశ్యలచేఁ బ్రదర్శింపఁ బడుచున్న యక్షగానములు పెంపొందుచుండు నీకాలమున, దక్షిణదేశమున విజయనగరరాజ్యమున కుపశాఖలుగా తంజావూరు మధురరాజ్యము లాంధ్రనాయకరాజుల పరిపాలనమున వెలసినవి. ఆంధ్రదేశమునందును, దక్షిణదేశమునందును, ఈకాలమున యక్షగానరచనము మిక్కిలి ప్రబలఁ జొచ్చెను.ఇవి యిట్లు కలావతులచేతఁ బ్రదర్శింపఁబడుచున్నవాట గొఱితగాఁ గనిపట్టియో యేమోకాని, కృష్ణాతీరమునందలి కూచిపూఁడిగ్రామమున సిద్ధేంద్రుఁడను యోగియొకఁడు భాగవతకథలను పారి

జాతము, గొల్లకలాపము మొదలగుపేళ్ళతో యక్షగానము లుగా రచియించి శాస్త్రీయమయిన భరతనాట్య సంప్రదాయములకు రక్షగా, స్త్రీనిస్సహాయముగా, నాయూరిబ్రాహ్మణుల చేతనే ప్రదర్శనము చేయింప నేర్పాటుచేసెను. ఆయూర జన్మించిన బ్రాహ్మణుఁ డెవ్వఁడుగాని, ఒక్కతూరి యైనను, యక్షగాన ప్రదర్శనమున స్త్రీవేషమును ధరించి తీరవలెననియు, అది వారి కులాభ్యుదయ హేతువనియు కూడ శాసించెనట. నేఁడు కూడ కూచిపూఁడి బ్రాహ్మణులు శాస్త్రీయమయిన భరత నాట్యముతో భాగవతకథలను ప్రదర్శించువారుగా నున్నారు. ఈసంప్రదాయము వెలసినపిదపనే తత్ప్రదర్శకులకు భాగవతులనియు, తద్రచనములకు ఆటభాగవతములనియుఁ బేరయ్యెను.

---

## ఆటభాగవతములు.

ఈ భాగవతకథలలో పారిజాతహరణకథ హృద్యతరమగుటచే దానికిఁ బ్రచారమెక్కువయ్యెను. అది హృద్యతరమగుట కందలి సవతులకయ్యపుఁబట్టు ప్రధానకారణము. దీనిఁబట్టి యక్షగాన సామాన్యమునకుఁ బారిజాతము లనియుఁ బేరయ్యెను. ఏయక్షగానముఁ బ్రదర్శించినను అందు సవతుల కయ్యపుఁ బట్టునకుఁబ్రసక్తి గల్పించుటయో, లేక, పారిజాతమునందలి తత్కథాఖండమునే స్వతంత్రముగాఁ బ్రదర్శించుటయో పిదప నేర్పడెను. ఈసవతులకయ్యపుకథపట్టు హృద్యతరమగుటచేఁ బ్రబంధకవులను గూడ నిదివలపించెను. కళా

పూర్ణోదయమున పింగళి సూరన్న పారిజాత కథలోని సవతుల కయ్యపుఁ బట్టు ని ట్లనుకరించెను.

అంతమదింపకువే యనిపల్కిన నంతమదింపకువే యనుచున్
గంతులడంచెద లెమ్మనిపల్కిన గంతులడంచెద లెమ్మనుచున్
రంతుల నేమిఫలంబని పల్కిన రంతుల నేమిఫలంబనుచున్
బంతముచూడఁగ దేయనిపల్కినఁబంతముచూడఁగ దేయనుచున్.

సీ. ఒట్టుసుమీయన్న నొట్టుసుమీయంచు
నేమేమియనిన నేమేమియనుచుఁ
గానీగదేయన్నఁ గానీగదేయంచు
నింకేలయనిన నింకేలయనుచు
నోసిపోవేయన్న నోసిపోవేయంచు
నౌనంటిననిన నౌనంటిననుచు
మఱువకుమిదియన్న మఱువకుమిదియంచు
నీవెంతయనిన నీవెంతయనుచు
నొకతెమగనికి నాసించు టొప్పదనిన
నొకతెమగనికి నాసించు టొప్పదనుచుఁ
బట్టియాడె నారంభతోఁ బ్రథమరంభ
ప్రియుఁడు నిలుమన్న నిలువక పెద్దరొదగ.

కళా. ఆ. 3—౧౯౫, ౧౯౬.

ఆంధ్రదేశమున వెలసిన యీకూచిపూఁడిభాగవతముల ప్రయోగవైశారద్యము దక్షిణదేశమునకుఁ గూడ వ్యాపించిన

డి. ఆనాఁడు కూచిపూఁడి భాగవతుల యాటభాగవతసంప్రదాయము నేఁటికిని దక్షిణదేశమునగలదు. దక్షిణదేశమున బ్రాహ్మణులు పురుషులే నేఁడును భాగవతయక్షగానములను దెలుఁగువానినే ప్రదర్శింతురు. ఆంధ్రదేశమున వెలసినయక్షగానములినూఱిటికిఁ బైచిలుకు పరిగణింపఁబడినవి. వీని ననుసరించి వెలసిన దక్షిణదేశపు యక్షగానములు మున్నూటికిఁ బైచిలుకుగలవు. భక్తాగ్రేసరుఁ డనఁబడిన శివనారాయణ తీర్థులవారు (కృష్ణలీలాతరంగిణికర్త) త్యాగరాజస్వామివారు పారిజాతాపహరణమని, నౌకాచరితమని భక్తిరసభరితములయినయక్షగానములను రచించిరి. భగవత్కథలతోఁ బురాణకథలతోఁ బెంపు వెలసినయీ భాగవత యక్షగానములు తత్ప్రదర్శనములు నాయకరాజుల కాలమునను, మహారాష్ట్రరాజులకాలమునను మితిమీఱి యాయారాజుల శృంగారజీవితవర్ణనాత్మకములుగాఁ గూడ రచితములై ప్రదర్శితములగుచు వచ్చినవి. దిక్ప్రదర్శనలుగా కొన్నికురవంజులను యక్షగానములను భాగవతములను, బేర్కొనుచున్నాను.

“కిరాతార్జునీయము, శ్రీగిరికురవంజి, గంగాగౌరీవిలాసము, అలమేలు మంగావిలాసము, ఎఱుకలవేషకథ, కపోతవాక్యము, గరుడాచలము, త్రిపురసంహారము, దారువనక్రీడ, నలచరిత్ర, నిజలింగచిక్కయ్యకథ, కన్యకాచరిత్ర, పారిజాతాపహరణము, పార్వతీపరిణయము, మృత్యుంజయవిలాసము, శివ

పారిజాతము, సముద్రమథనము, విజయరాఘవ చంద్రికా విహారము, రఘునాథనాయకాభ్యుదయము.—"

భిన్నపాత్రవేషధారణములేక సింగి, సింగఁడు (కొన్నింట కోణంగికూడ) పాత్రలతో వెలసిన. వీథినాటకములనఁబడు కురవంజులు యక్షగానరూపమునఁ బెంపొందినపుడు వేషభేదముగల పాత్రభేదములును బెంపొందెను. ఇట్లు పాత్రబాహుళ్యముకూడ గలవైన యక్షగానములందు సంధివచనములఁ జెప్పు కోణంగి, లేక, సూత్రధారుఁడు, 'వచ్చెనమ్మా సత్యభామ-' ఇత్యాదివిధములను, 'అంతట హనుమంతుఁ డేమనుచున్నాఁడు' ఇత్యాది విధములను, బాత్రములఁ బేర్కొనఁగా, తద్వేషధారులు వచ్చి తమయాటపాటలు నెఱపుదురు. ఇట్లింకను పెంపొందిన యక్షగానములు తెరలు, రంగభేదములు కలవయికొంత సంస్కృత నాటకచ్ఛాయయుఁ జొప్పడఁగా నాటకములను పేరను గూడఁ బదునెనిమిదవ శతాబ్దినాఁటికిఁ బేర్వెలసినవి.

ఇంచుమించుగాఁ దెలుఁగున నేనూఱింటిదాఁక లెక్కింపఁదగియున్న యక్షగానములలో సుగ్రీవవిజయమొక ప్రశస్తకృతి. దీనికర్త.

కందుకూరి రుద్రకవి.

ఈతఁడు విశ్వబ్రాహ్మణ వంశ్యుఁడు. కందుకూరికిఁ జేరువనే పాలేటియొడ్డున గల చింతలపాలె మను గ్రామమీతని యూరు. ఆయూరనే తద్వంశ్యు లిప్పటికిని గలరు.

రుద్రకవి మూలమున నావంశమువారికి 'కవివారు' అని యుప
నామ మేర్పడినది. ఆవంశమున రుద్రకవికిఁ దర్వాతఁ బలువురు
రుద్రకవినామకు లుండిరి. తొలుతటి రుద్రకవి కృష్ణదేవరాయల
యాస్థానమున నష్టదిగ్గజములనఁబడు కవు లెనమండ్రుగురిలో
నొక్కఁడుగా నుండెనట*మల్కిఇబ్రహీంకాలమునఁ గూడ నొక
రుద్రకవియుండెను. ఇబ్రహీంకాలమునఁగల రుద్రకవియే కృష్ణ
రాయలకాలమున బాలుఁడుగా నుండఁబోలును. చింతలపాలె
మనుగ్రామమును మల్కిఇబ్రహీంప్రభువే రుద్రకవి కొసఁగెను.

అద్యాశీతిచతుశ్శతాధిక సహస్రంవై శకాబ్దాగతాః
అస్మిన్ శ్రీజయవత్సరే జయతిథౌ మాసేచమాఘేతథా
పంచమ్యాం ద్వయతింత్రిణీ జనపదం రుద్రస్యవిద్వత్కవేః
ప్రీత్యాశ్రీయిభరామభూపతిరదాత్ క్షోణీధరాఖండలః॥

ఇబ్రహీం ప్రభువిచ్చిన యగ్రహారమును నిన్న మొన్నఁ
టిదాఁక, తద్వంశ్యులే యనుభవించుచుండిరి.

సుగ్రీవ విజయము రచించిన రుద్రకవియే నిరంకుశోపా
ఖ్యానమని గ్రంథాంతరము రచియించెను. రెండుగ్రంథములం
దును గర్తకు కందుకూరు జనార్దన భక్తత్వము, పెదలింగనా
ర్యపుత్రిత్వము గలదు గావున రెండుగ్రంథములు నొక్కనివే
యగుటస్పష్టము. నిరంకుశోపాఖ్యానమున,

---

* రుద్రకవి విషయమును చాటుపద్యమణిమంజరి ద్వితీయభాగమునఁ
జూచునది.

"చేరి కన్నడభూమి చెఱవట్టుపాశ్చాత్త్య
నృపతికైనను కొంతకృపదలిర్చు.

అని సీసచరణ మున్నది. అది విద్యానగరమును దురుష్కులు కొల్లఁగొట్టిన దుస్సందర్భమును దెలుపుచున్నది. విద్యానగర వినాశనము క్రీ. శ. 1568 నాఁడు జరిగినది. కావున నిరంకుశో పాఖ్యానరచన మఱుతరువాత జరగినదగును. అప్పకవీయమున వినుకొండలో గుంటుపల్లిభాస్కరయగారి సముఖమున కందు కూరి రుద్రకవి కవితాచర్చ జరపినట్లు కలదు. మనరుద్రకవి యాతఁ డగునేమో! నిరంకుశోపాఖ్యాన సుగ్రీవవిజయకర్త క్రీ. శ. 1568 ప్రాంతములవాఁడేని, కొంతతర్వాతివాఁడేని కాఁ గలఁడు. దక్షిణదేశమం దల్పముగా నాంధ్రదేశమం దధికము గా యక్షగానములరచనములు, ప్రయోగములు సాగుచుండిన కాలమది.

## సుగ్రీవవిజయము.

శ్రీమద్రామాయణమునఁ గల కథాఖండములలో సుగ్రీవవిజయకథ యొక కండపట్టు. అత్యల్పకాలమున వడివడిగా గంటలలో నడచిన యీకథపట్టు రామలక్ష్మణులు, హనుమం తుడు, సుగ్రీవుఁడు, వాలి, అంగదుఁడు, తార అను కథాపాత్ర ముల శీలపు మేలిమినొఱసిమెఱుఁగు తఱుగులు చూపిన యొఱ గల్లనఁ దగినది.

తెలుఁగున గుత్తినదీవిరామాయణాదు లగు రామాయణ గేయకృతులలో నీసుగ్రీవవిజయపుఁ గథపట్టు చాలహృద్యరచనములతో నున్నది.

ఎంతపని చేసితివి రామా! నిన్ను
నేమనందును సార్వభౌమా!
చెంతకిటు రాలేక చెట్లలో దాగుండి
వింతమృగమునుగొట్టు విధమాయెనా బ్రతుకు!

ఇత్యాది గేయములను పలువురు పాడుచుందురు.

ఈరుద్రకవి సుగ్రీవవిజయమునుగూడ స్త్రీ, వృద్ధ, పామరాదులు పలువురు పాడుచుందురట! ఆయాపాత్రముల పాటలు తత్తద్వేషధారులు వచ్చిపాడునట్లును తక్కిన సంధివచనాదులు ఒక్కరిద్దఱు సూత్రధారప్రాయులు పఠించునట్లును, నీసుగ్రీవవిజయము వీథియాటఁగా నాడబడుచుండెడిది. ప్రాచీన సంస్కృతనాటకరచయితలు భాసభవభూత్యాదు లీ సుగ్రీవవిజయౌచిత్యమును దమనాటకములలో విమర్శించిరి. శ్రీరాముని శీలమును శ్రీవాల్మీకి రామాయణ పద్ధతిని సమర్థించిరి.

---

" కీర్తింతురెవ్వానికీర్తి గంధర్వులు - గాంధర్వమునఁ యక్షగానసరణి - భీమఖం. 3 ఆశ్వా. శ్రీనాథుని కాలమున యక్షగానములు ప్రబలియుండుట దీనిచేఁ దెలియనగును. దీని పీఠిక 8 వ పుటలో ఫుట్ నోటులో చేర్చుకొనునది.

భవభూతి "యద్వా కౌశల మింద్రసూనుదమనే తత్రా ప్యభిజ్ఞో జనః" యని దీని యౌచిత్యము నించుక చెనకెను. మనరుద్రకవి సంస్కృతాంధ్ర రామాయణకవులు త్రొక్కిన త్రోవనే త్రొక్కెనుగాని, యపూర్వకల్పనాంశము నేమాత్రము నిందు జేర్పలేదు.

ఆ యాపాత్రములు ప్రసిద్ధరామాయణములలో నట్టి యుక్తిప్రత్యుక్తులం గలవిగా చిత్రములయ్యెనో యిందు నదేతీరు గలదు. కాని యిది దేశిరచనముతో గేయరూపమున నుండుట విశేషము. ఇందలి క్రింది గేయరచనలు ప్రశస్తములయినవి !.

హా సతీమణీ ధర్మచారిణి హా గుణోన్నత జనకసుత ననుఁ
బాసిపోయితి వింతలోనే పద్మనయన
లేటిమాయలు మదిని దెలియఁగ లేక పాపపురక్కసునిచే
బోటి నిను గోల్పోతి నిక నాకేటి బ్రదుకు !

* * *

లలన నినుఁ గలనైన బాయఁగఁ గలన నీవిట లేకయుండినఁ
జలన మొందెను నాదు హృదయము జలజనయన !

* * *

తరణికులమునఁ బుట్టి శరచాపములఁ బట్టి
తరుణి గోల్పడుకంటె మరణమే మేలు
నను శౌర్యవంతుఁడని తనపుత్రి నిడినట్టి
జనకవిభుఁ డీవార్త విని నగవకున్నె.

* * *

న్యాయ మెఱుఁగక చంపితివి నరనాథ పాపముఁ గట్టికొంటివి
బోయవింతియె కాక నీవొక భూమిపతివా ?

* * *

శ్రీరామ నీరామఁ జెఱఁగొన్న రావణుని
వారిధులముంచితిని వాలమునఁ జుట్టి
ఒకమాట నాకుఁ జెప్పకపోయితివిగాక
సకల దైత్యుల నుగ్గి జానకిని దేనె ?

* * *

ఆలిఁ జెఱఁగొనిపోయినట్టిదశాస్యుఁ జంపక నిర్నిమిత్తము
వాలి నేటికిఁ జంపితివి రఘువంశతిలకా !
ఇట్టి సాహసకర్మ మెచటికి నేఁగె భరతుఁడు నీను వెడలఁగఁ
గొట్టి రాజ్యము పుచ్చుకొన్నడఁ గువలయేశా !
న్యాయమేటికిఁ దప్పితివి రఘునాథ జానకితోడనే చెఱఁ
బోయెనే నీరాజనీతియు భూరిమతియున్.

* * *

శ్రీరామచంద్రమూర్తి చెట్టుచాటుననుండి వాలిమేనఁ గాఁడనేసిన వాఁడిములుకులకంటె, నిక్కడ తార ప్రత్యక్షమై నిలుచుండి శ్రీరాముని యంతరంగము నుచ్చిపోవునట్లు ప్రయోగించిన పలుకుములుకులు క్రొవ్వాఁడిగలవి.

ఈలఘుకృతి వీరకరుణరసభరితము. నీతిహృద్యము. స్త్రీ బాల, పామరాములు గూడ పఠింపఁదగినది.

ఈ యక్షగానమున నీక్రింది దేశిరచనలున్నవి. త్రిపుట, జంపె, కుఱుచజంపె, అర్ధచంద్రికలు, ఆటతాళము, ఏకతాళము, ద్విపదలు, ధవళములు, ఏలలు. అర్ధచంద్రికలు త్రిపుటాదిరచనల ఖండరచనలు గాఁబోలును. ఇందలియర్ధచంద్రికలెల్ల నొక్క తెఱఁగునడకగలవిగాక భిన్నగతులతోనున్నవి. సంగీతతాళలక్షణము లెఱిఁగినవారు వానిప్రభేదములు గుర్తింపవలెను.

కురవంజులు,యక్షగానములు నింకను మంచిరచనములు గలవి కొన్నియున్నవి. అవియేవేని యీ సుగ్రీవవిజయమువలె సుముద్రితము లైనచో ఆంధ్రమధురకవితావిశేషములను సహృదయు లింక నధికముగా నాస్వాదింపఁ గల్గుదురు.

ఆంధ్రవాఙ్మయమున విలువగల యక్షగానవిభాగమున సుప్రఖ్యాతమగు నీరుద్రకవి సుగ్రీవవిజయమును శ్రీకపిలేశ్వరపురాధిపతులు, సాహిత్యవినోదులు, శ్రీ బలుసు బుచ్చిసర్వారాయప్రభువులు చక్కఁగా ముద్రింపించి యాంధ్రభాషాసాహిత్యవేత్తలకు వేడుకగూర్చిరి. ఇంకను వీ రిట్టిసత్కృతులఁ బ్రకటింప సర్వేశ్వరుఁ డనుగ్రహించుఁగాక.

మద్రాసు,
బహుధాన్యమహాశివరాత్రి. } వే. ప్ర.

౧

# సుగ్రీవ విజయము.

ఉ. శ్రీవిభుఁ గొల్చి శంకరు భజించి చతుర్ముఖు నెంచి భార్గవీ[1]
గ్రావసుతాసరస్వతులఁ బ్రార్థనసేసి గణేశ పాదపూ
జావిధి సల్పి దేశికుల సంస్తవ[2]నంబొనరించి కావ్యా
న్యా[3]దికుల [4]న్నుతించి కవితాజముల న్గరిమించి సేయుఁగన్.[5]

వ. అని కవీశ్వరుండు కృతీశ్వరుండగు [6]కందుకూరిజనార్దనస్వామి
నేమని [7]కొనియాడుచున్నాఁడు.

త్రిపుట.[8]

లలితగాత్రుఁడు శుభచరిత్రుఁడు దళితశత్రుఁడు సుజనమిత్రుఁడు
నలిననేత్రుఁడు కందుకూరిజనార్దనుండు.

ఇందిరాహృద్యుఁడు సాధువ[9]ర్యుఁడు పృథులశౌర్యుఁడు మేరు
ధైర్యుఁడు నందితార్యుఁడు కందుకూరిజనార్దనుండు.

ధృతివిశాలుఁడు గానలోలుఁడు దివిజపాలుఁడు ధర్మశీలుఁడు
[10]నతదయాళుఁడు కందుకూరిజనార్దనుండు[11]

---

1 వారిధి. 2 గ. మొప్పఁగఁజేసి. 3 గ. ఘ విధులన్. 4 జ ఝ. గణించి. 5 చ కావ్యసగర్భుల నాదిసత్కవులఁ బ్రార్థనజేసి నుతించి వేడు కన్ 6 క. ఆశ్రితజనపోషకుండైన 7 ఖ. ఘ. జ. ఝ. కీర్తింపుచున్నాఁడు 8 చ. ఆహిరిరాగం 9 గ. చర్యుఁడు 10 ఛ. నుత 11 చ. జ. ఝ లలో నీ చరణము రెండవదిగా నున్నది.

వ. అని మఱియు[1] సద్దేవతాసార్వభౌమునకు[2] షష్ఠ్యంతంబులు
సెప్పిన విధం బెటువలెను.[3]

అర్ధచంద్రికలు [4]

చదువులు దెచ్చిన జలచరపతికిన్
కుధరము మోచిన కూర్మంబునకున్
మేదిని దాల్చిన యాదిమకిటికిన్
కనకకశిపుఁ దునిమిన నరహరికిన్
బలినణఁచిన మాయలవడుగునకున్
మనుజేశులఁ గొట్టిన రామునకున్
[5]రావణుఁ [6]జంపిన రఘువర్యునకున్
[7]భానుజుఁ [8]గూల్చిన బలభద్రునకున్[9]
దనుజసతులఁ దగిలిన బుద్ధునకున్
ఖలు సణఁపంగల కల్కాకృతికిన్
సర్వము దానగు [10]జన్నపునికిన్.

వ. అంకితముగా నా యొనర్పంబూనిన సుగ్రీవవిజయం బను
యక్షగానంబునకుం గథాక్రమం బెట్టిదనిన.[11]

---

1 క. ఖ గ. ఘ. చ. ఛ. జ. సన్నుతించి 2 చఛ. ఝ. యా దేవునకు
3 సెప్పెనట యెటువలెను. (అన్నిటియందును) 4 చ. సౌరాష్ట్రరాగం 5 క. గ.
సేతువుగట్టిన సీతాపతికిన్ 6 జ. గూల్చిన 7 జ. భావజు 8 గ. గొల్చిన 9 దీని
పిదప, గ. గోవులఁగాచిన గోపాలునకున్ 10 క. గ. చ. చక్రాస్త్రునకున్
11 ఖ. జ. క్రమంబెటువలె నుండెను.

సీ. శ్రీరామచంద్రుండు సీతామహాదేవిఁ
గానంబున వెదకంగవచ్చి
పంపాసరోవర ప్రాంత్యభూములయందు
సౌమిత్రియునుఁదాను సంచరింప
నావేళ సుగ్రీవుఁ [1]డధికసంభ్రమముతో
ఋష్యమూకమున వర్తించుచుండి
చూచి యాఘనుల తేజోవి[2]శేషములకు
వెఱఁగంది మంత్రికోవిదు[3]న కనియె
వీరు [4]మనలను వధియింప వేషమొంది
వాలి పంపున వచ్చిన[5]వారు గాను
నాకుఁ గాన్పించుచున్నది గాకయున్నఁ
దాపసులకేల శరచాప[6]ధారణంబు.

వ. అని పలికి యచ్చోట నిలువంజాలక[7] భయపడుచున్న సుగ్రీవునితో[8] హనుమంతుం డేమనుచున్నాఁడు.

త్రిపుట.

కపికులోత్తమ నాకుఁజూడఁగఁగపటవేషము గానరాదికి
విపుల పుణ్యులఁ బాపచుతు లని వెఱవనేలా.

---

1 చ. ఛ. డఖిలమంత్రులుఁదాను 2 ఘ. విలాసములను 3 ఖ. ఛ కోవిదుల 4 క. ఖ. మనమును, గ. ఘ. చ. ఛ. మనముల 5 ఘ. వారివలెను 6 గ. ఘ. ఛ. ధారణములు 7 గ. చ. జ. నిలువశాకరింపక, ఛ. నిలువ సైరింపలేక 8 క. సుగ్రీవునిం జూచి.

(2) ఏల యిచటికి వచ్చిరో వీరెవ్వరో యీ రూపవంతులు
చాల [1]పరిశోధించి చూతము జడియ వలదు.[2]

(3) [3]రాజవంశ్యులు రాజతేజులు రాజపురుషులు రాజవీక్ష్యులు
రాజసంబున నిటకు నేమిట రాఁగతంబో.

(4) ఈ మనోహరరూపవైఖరు లిట్టి తేజముఁ గలుగువారికి
భూమినెటువలె దుష్టగుణములు వొడమునయ్యా.

(5) ఏను నచటికిఁ బోయి వారల పూర్వికంతయుఁ దెలిసివచ్చెద
భానునందన వెఱవనేటికిఁ బంపు నన్ను.

(6) [4]నేర్పునను జని వారి రాకయు నియతవృత్తియు నిజముఁ
గల్లయు నేర్పరించెద [5]నుండుమిచ్చట నినతనూజా.

---

1 ఘ. చ. జ. ఝ. పరమరిసించిచూడక 2 క. యందు రెండు మూఁడు చరణములకు మాఱుగా,

కపటమూర్తుల ఖలుల నప్పుడె గనగవచ్చును వీరలందును
కపటమించుకద్దైనఁ గానము కలఁగ నేలా.

3 ఖ. ఘ. చ. జ. ఝ లందు రెండు చరణములు మాత్రమే గలవు. గ. యందైదవదియుఁ గలదు 4 గ. ఘ. ఛ.ల యందు కడపటిదగు,

పోఁడిమిగ నే వారితోడను పూసగ్రుచ్చినరీతిఁ బలికియు
వేడుకలారఁగఁ దెలిసివచ్చెద నూరకుండు.

ఝ.లో.

హాత్రివీరులు చూడ సజ్జనవృత్తి నరసి యూరకె
తత్తరింతురే యరసిచూడక తపనతనయా.

5 క. వెఱవకుండుము.

వ. [1]అని పలికిన నీవుపోయి వారల వృత్తాంతం బంతయుఁ దెలిసి రమ్మని హనుమంతుని బంపి సుగ్రీవుండు దా నచ్చోట నుండ వెఱచి మలయాద్రికిఁ బోయె నట. హనుమంతుండు రామలక్ష్మణుల సన్నిధికి వచ్చి దండప్రణామంబులు [2]సేసి యేమనుచున్నాఁడు.

త్రిపుట.

అయ్యా మీరలు రాజసుతులో యతులో తెలియఁగరాదు సం
దియమయ్యె ముని వేషములు నృపచిహ్నములు గలుగన్
ఏల నిచటికి వచ్చితిరి మీ రెవ్వ రెప్పుడు నెచట నుందురు
చాల మిముఁ గనుఁగొన్న [3]మా కాశ్చర్య మయ్యెన్.
వెంట నెవ్వరు లేక యీ ముని వేషములతో నడవిలోపల
నొంటిఁ దిరుగఁగ నేమి కార్యం బొదవె మీకున్ [4]

---

1 ఝ. అనిన సుగ్రీవుండు హనుమంతుని వాక్యంబులు విని అయినను
2 ఝ. లాచరించి ముకుళితకరకమలుండై యేమనుచున్నాఁడు 3 క. ఖ ఘ. జ. ఝ. మది కాశ్చర్య 4 క. ఖ. అనిపలికిన హనుమంతునిఁజూచి లక్ష్మణునితో శ్రీరామచంద్రుం డేమనుచున్నాఁడు.

జంపె. వీనినమ్మఁగవచ్చు విశ్వాసపరుఁడౌట
వీనినమ్మఁగవచ్చు విశ్వంబులోను.
పుట్టు బ్రహ్మచారి భుజబలోన్నతశాలి
ఘనవజ్రపంజరము కంటె లక్ష్మణుఁడా.
మంచివాఁడగు వీఁడు మర్మజ్ఞుఁ డితఁడౌను
మన జానకిని దెలియ మతి యుత్తముండు.

వ. అనిన శ్రీరామచంద్రునితో హనుమంతుం డేమనుచున్నాఁడు.

ద్విపద. అని పల్కి వినయమొప్పారంగ నున్న
హనుమంతుఁ జూచి యిట్లనియె లక్ష్మణుఁడు.
వనచరవీర యిక్ష్వాకువంశమున
జనియించి లోకప్రశస్తుఁడై నట్టి
దశరథేశ్వరుఁడు మా తండ్రి యీ విమల
[1]యశుఁడు రాముఁడు లక్ష్మణాహ్వయుఁడేను
దండ్రి యానతిమీరాఁదఁ దాపస[2]వృత్తి
దండకాటవిలోన [3]ధరణిజ మేము
సంచరింపఁగ రామ జనపాలు దేవి
నంచిత చారిత్ర యగు సీత నెతు
కొనిపోయె దుష్ట[4]మూర్తుండు రావణుఁడు
మనమున నెంచక [5]మము డాగురించి.

---

త్రిపుట. (?) నాకూపుఁన్నపుడె నాతల్లిదండ్రివని
నీపాదపద్మములు నే చేరి కొలుతుఁగా.
నీవె నా గురుఁడవని నీవె నా దైవమని
నీనిపుడు నన్నేలు నిన్నెపుడు గొలుతుఁగా.
అని పలుకు హనుమంతునితో లక్ష్మణుఁడేమనుచున్నాఁడు.

1 ఝ యశుఁడు రాముఁడు లక్ష్మణాఖ్యుండ నేను 2 గ. క్రియల 3 ఝ. దావుగా మేము 4 గ. వర్తనుఁడు, ఝ కొనిపోయె మమ్ముఁ గైకొనక రావణుఁడు 5 క. ఖ గ. మము మోసగించి, ఘ. ఛ. మనమున వెఱవక మమ్ము మొఁగి ఝ మొనయుఁగలేక మమ్మను గను మొఁగి చ. మనమున నేవగింపఁగ మమ్ము మొఁగి.

వాని [1]పోఁబడి ఘోరవనభూములందుఁ
బూనికఁ [2]దెలియంగఁ బూనియే తెంచి
కమనీయగుణపుష్కలబరి యా శబరి
సుమహితాత్మ్మఁడటంచు సుగ్రీవుఁ జెప్ప
దానిచే నతని వృత్తాంత మంతయును
వీనుల కింపుగా విని యా కపీంద్రు
[3]నాదరంబున [4]నేలి యతని చిత్తంబు
[5]ఖేదమంతయు మాన్పఁ గృప పుట్టి యిటకు
వచ్చినవార [6]మెవ్వఁడవు మామదికి
[7]వచ్చియున్నవి నీ ప్రవర్తన ల్గొన్ని
దెలియఁ జెప్పుమటన్న దినకరవంశ
[8]జలధీందునకుఁ గపిచంద్రుఁ డిట్లనియె [9]

జ. పె. [10]

ఇనవంశతిలక నేనినతనూభవు[11] మంత్రి
నవిలజుఁడు నాపేరు హనుమంతుఁడంద్రు.
కపులకెల్లనురాజు కార్యఖడ్గములకు[12]
నిపుణుండు సుగ్రీవుఁడపరిమితబలుఁడు
మేలు పొందఁగ నతని మీాకు బాటుగఁజేయ
నలినాప్తకులవ[13]ర్య నా చేతనౌను.

---

1 ఘ. ఝ. వెంబడి 2 ఘ. తెలియఁగఁ బోవనేతెంచి, ఝ తెలియక 3 ఘ. నాదరంబుగ నతని చిత్తంబులోని 4 జ. జేరి 5 ఖ ఘోక 6 క. ఘ. ఛ. మెవ్వఁడవీవు 7 క. ఖ. ఘ. ఛ. వచ్చియున్నది నీ ప్రవర్తనగొంత, ఝ వచ్చితి మనిచెప్పి వనచరుఁడనిటకు వచ్చితి నీ పేరు వర్తనముగొంత 8 జలధిచంద్రునకు, అని యన్ని ప్రతులలో నున్నది 9 ఝ చంద్రుండుపలికె 10 చ. భైరవి 11 ఘ. జుని 12 ఖ. ఛ. లను, చ. లందు 13 క. ఛ. తిలక.

వ. [1]అనిన రాఘవేశ్వరుని చిత్తం బెఱింగి లక్ష్మణుఁడు హనుమం
తునితో[1] నేమనుచున్నాఁడు.

జంపె [2]

శ్రీరామచంద్రుఁ డాశ్రితరక్షకుఁడు మేరు
ధీరుండు శూరుఁడు దివ్యాస్త్రవిదుఁడు
ఈ మహామహులసేవ యే ప్రొద్దుఁ గావింతు
నేమఱక [3]బంటనై యేను గపివర్య
పూనికొని రఘురామభూపతికి సాధింప
రానికార్యము లేదు త్రైలోక్యమునను
[4]ఐన రాజులు నోఁటి నరుగ ధర్మముగాదు
కాన రాముఁడు మిమ్ముఁ గైకొనఁగఁదలఁచెన్.

వ. అని పలికి నీవు పోయి గొబ్బునఁ గార్యంబు సమకూర్పు మని
పంపిన హనుమంతుండు శ్రీరామలక్ష్మణులకు మ్రొక్కి వీ
డ్కొనిన పిమ్మట నెటువలెను.[5]

ద్విపద. అనిలనందనుఁ డేగి యర్కతనూజుఁ
గని మ్రొక్కి పలికె నో కపికులాధీశ
ఆహాధి [6]నీకు ననాయాసమునను
శ్రీరాముఁ డనెడి నిక్షేపంబు దొరకె

---

1 క. అనిపలికిన రామభద్రు 2 చ. కల్యాణి 3 చ. వర్తింతు నేను 4 ఈపాఠము ఘ. యందుమాత్రమే గలదు 5 క. ఖ. గ. ఘ. ఝ. మ్రొక్కి చనునప్పు డెటువలెనండెను 6 క. నీకనాయాసంబుకతన.

నింక నీయక్కఱలెల్లను దీఱె
గొంకక రఘురాముఁ గొల్వ మేతెంచి[1]
యనిన సుగ్రీవుండు హనుమంతుతో[2]డ
ననియె సంతసమంది యనఘ నీకతన
సలలితంబుగ రామచంద్రుని జూడఁ
గలిగె నాశోకాంధకారంబు వాసె
నాలస్యమేల చయ్యన ఋష్యమూక
శైలంబునకు రామజనపాలుఁ దోడి
తెమ్మన్న నేఁగి ధాత్రీపాలసుతుల
సమ్మతిఁ దోడ్కొని సరగ నేతెంచి
నికటస్థలంబున నిలిపి సుగ్రీవు
నకు విన్నవించిన నయమొప్ప నతఁడు
వచ్చి యారాఘవేశ్వరునకు మ్రొక్కి
మచ్చిక నతనిచే మన్నన ల్గాంచి
యమ్మహామహునిచే నగ్నిసాక్షిగను
నమ్మికల్గొని తాను నమ్మికలొసఁగి
గుహలోపలికి దోడుకొనిపోయి మున్ను
మహిపుత్రి యాకాశమార్గంబునందు

1 క. కొంకకు రఘురాము గొల్వ మేతెంచు ఘ. కొల్వకే తెమ్మ
ఖ. కొల్వ మేతెంచి జ. ఝ. గొల్వకే తెంచు 2 ఖ. ఘ. జూచి.

దనుజాధముండైన దశకంఠుఁ డెత్తు
కొనిపోవు నప్పుడా కుధరంబుమీఁద
వడి మూటగాఁ గట్టి వైచినయట్టి
తొడవులం గడుభక్తితోఁ గొంచు వచ్చి
యవనీశునకు నిచ్చి యవి వచ్చినట్టి
వివర మంతయుఁదెల్ప విని మూర్ఛవో[1]యి
[2]యల్లనఁ దెలివొంది యాభూషణముల
నెల్లనేర్పడఁ జూచి యెదనొత్తుకొనుచు.

వ. [3]అప్పుడు దుఃఖావేశంబున రామచంద్రుం డేమని శోకించు చున్నాఁడు.

త్రిపుట [4]

(1) హా సతీమణి ధర్మచారిణి హాగుణోన్నత జనకసుత నను
బాసిపోయితి వింతలోనే పద్మనయన

(2) ఎంతభయపడి తల్లడించితొ యెంతయుడలితొ యెంతబడలితొ
యింతి రావణుఁడెత్తుకొనిచన[5] నేమిసేతున్[6]

(3) నన్ను[7] విడిచియు నిలువఁజాలక నాతివచ్చితి వడవిఁదికుగను
నిన్నువిడియేసెట్టులోర్తును నీలవేణి

---

1 చ. బొందె(అ) 2 మెల్లనఁదెలిసి యా మెలఁత భూషణము, లెల్ల
3 ఘ. అంతట 4 చ. ఆహిరి 5 ఘ. చ. చనె 6 దీనిపిదప క. లో
ఓగుణాంబుధి పూర్ణచంద్రిక రూపాంబుధి మథనసన్నుత
ఓగుణోన్నత నీవు నన్విడిపోఁగదగునా
గ. నీవు నన్నెడబాయఁదగునా ఘ. నిన్నువాసి నే నోర్వఁగలనా
7 గ. ఘ. నీవుండఁజాలక.

(4) లేఁటి మాయలు మదినిదెలియఁగలేక పాపపుఱక్కసునిచే
బోఁటి నినుఁగోల్పడితి నిఁక నాకేటిబ్రతుకు

(5) [1]ఇందుముఖి నినుఁబాసినప్పుడె యేలపోకనునిలిచెఁబ్రాణము
నిందలకుఁ బాలైతి ధరలో నిన్నుఁబాసి
రమణిరో నినుఁబాసినప్పుడె రాత్రిరే శివరాత్రిరాయెను
[2]నిముసమైనను నాకుఁకంటికి నిదురరాదు
పలుకుపలుకుననొలుకనమృతము పలుకనేర్చిన[3] జాణముద్దుల
కలికి చిలుకలకొలికి నిన్నెటగందునోక్కా![4]
కూడఁ[5]జని యాపసిఁడిమృగమునుగూల్చి చర్మముఁ దెచ్చి
నాఁడను, వేడుకలు [6]గనుఁగొనఁగనేరక వెఱ్ఱినైతి
లలన నినుఁ గలనైనఁబాయఁగఁగలన, నీ విటలేకయుండినఁ
జలనమొందెను నాదు హృదయము జలజనయనా
నన్ను నీవెడఁబాయవెన్నడు నిన్ను నేనెడఁబాయఁజాలను
గన్నరో యీవెతలు వచ్చెను గడవఁదగవే.

వ. [7]అని మఱియు[8] నేమనుచున్నాఁడు.[9]

---

1 క. లో ఈచరణములేదు 2 క. గుదులుకొను బాపమున కంటికి నిదురరాదు 3 ఘ. ముద్దుగుమ్మవు 4 ఘ. నెన్నడు గందునయ్యో 5 క. ఘ. కూడదన్నా 6 క. చెల్లింపనేరక ఘ. విహరించనేరక 7 అప్పుడు 8 క. ఖ. ఘ. మరిన్నేమనుచున్నాఁడు 9 చ. లో మొదటి రెండుచరణములు మాత్రమే యున్నవి ఘ. లో 4, 9, 10 చరణములులేవు

జంపె.

తరణికులమునఁ బుట్టి శరచాపములు పట్టి
తరుణిఁ గోల్పడుకంటె మరణమే మేలు
నను[1]శౌర్యవంతుఁడని తనపుత్రి [2]నిడినట్టి
జనకవిభుఁ డీవార్త విని వగవకున్న
ఒకట నొచ్చెము లేకయున్న రవివంశమున
కకట నాచే నింత యపకీర్తివచ్చెన్

వ. అనిపలికి [3]రాఘవేశ్వరుం డెటువలె నుండెను.

అర్ధచంద్రికలు.

కన్నుల నశ్రులు క్రమ్మగ వగచున్
ఔరా విధివశ మని తల యూఁచున్
ఏటికి ప్రాణము లిఁక నని తలఁచున్
క్రమ్మఱ సొమ్మలు రొమ్మున నొత్తున్
[4]ఏగతి నోరుతు నిఁక నని పలుకున్
[5]బాపురె విధి యని ఫాలము గొట్టున్.[6]

---

1 గ. ఘ. కార్య 2 క. నిచ్చిన 3 ఘ. ఛ. అనిమతిన్నెటువలెనుండెను చ. రామచంద్రుండెటువలెనుండెను ఖ. ఘ. ఝ. లలో నీవచనములేదు 4 క. ఏగతి నోపుదు నిపుడని 5 ఖ. ఘ. ఛ. లలో నీచరణములేదు 6 దీనిపిదప క. ఖ. లలో,

ఏమే జానకి యెందుబోతివో గదా యేమంటినే నిన్ను నో
భామారత్నమ యోర్వఁజాలగదవే ప్రాణంబు నీకిత్తునే

వ. అని పలికి వగవ సమయం బిది గాదు జానకిని సాధించుటకు మున్ను వీని పగ దీర్తు నని తలంచి సుగ్రీవునితో రామచంద్రుం డిట్లనుచున్నాఁడు.

గీ. నమ్ము సుగ్రీవ యింద్రనందను వధించి
నిఖిలవానరరాజ్యంబు నీకు నిచ్చు
వాఁడ మీలోన మీకును వైరమైన
కారణం బేమి యనఁ బల్కెఁ గపివరుండు.

జంపె.[1]

అఘవర్తనుండు మాయావి యనియెడువాఁడు
రఘువంశతిలక యొక రక్కసుఁడు గలఁడు
వాలితో ననిసేసి వాఁడు నిల్వఁగలేక
శైలగుహా చొఱఁబాఱె చనిభీతితోడన్.

---

యీమేర న్నను మన్మథాగ్ని బొరలన్ ఇట్లేచగా న్యాయమే
నామీఁదన్ దయలేక పోతి వటువిన్ భామామణీ జానకీ.

శా. ఓ చంద్రానన యో చకోరనయనా యో పుష్పగంధీ సఖీ
భూచక్రంబున నిన్ను బోలరె సతుల్ బొల్పొందగాఁ జూచినన్
... ... ... ...
నీ చాతుర్య లసద్విలాసమునకున్ నిన్నెంతునే జానకీ.

1 ఛ. పాడిరాగం.

చనినఁ బోవఁగనీక చనియె వెంబడిఁదాను
　　వనచరేంద్రుఁడు నన్ను వాకిటనె[1] యునిచి
చని వానితో నొక్క సంవత్సరముపోరె
　　ననిమిషాధిపసూనుఁ డాబిలములోనన్.

[2]అర్ధచంద్రికలు.
అంతనెత్తురుటేఱు లంతటనె[3] వచ్చెన్
రక్కసుని ఘోషములు వెక్కసములాయెన్
వినరాకపోయెఁ గపివీరవరు పలుకున్.

వ. [4]అంత నేను చింతాక్రాంతుండనై రాక్షసునిచేత వాలి మృతుండాయె నని నిశ్చయించి యాగుహావాత నొక్క పాషాణంబుఁద్రోచి యింద్రజునకుఁ దిలోదకంబులు విడిచి కిష్కింధకు వచ్చునప్పు డెటువలెనుండెను.

కుఱుచజంపె.[5]
వనచరోత్తములెల్ల వచ్చి—యుంచి
　　దినము చేకొని నన్నుఁ దెచ్చి
కపిరాజ్య పట్టంబు గట్టి—రెల్ల
　　కపులు చూడఁగ మూఁకగట్టి.[6]

---

1 ఖ. ఘ. చ. వాకిటను నునిచెక 2 చ. నాటు జ. రేకులు 3 క. అంతవేవచ్చెన్ 4 ఖ. చ. ఛ. చింతాక్రాంతుండనయ్యేను 5 ఛ. త్రిభంగులు 6 గ. వైభవంబలరంగ వచ్చి- వానరు లుభయపార్శ్వములందునుండి- అని రెండవచరణము పిదపఁ గలదు. ఘ. చ. ఛ॥లలో రెండుచరణములుమాత్రమే గలవు.

[1]మెఱయ నను దొరను గావించి- కొలిచి
ఇరుగడల భక్తిచే మించి.

ద్విపద.

అంత నారాక్షసు ననిలోనఁ ద్రుం[2]చి
సంతోష[3]చిత్తుఁడై చనుదెంచి వాలి
[4]యగ్గిరిగహ్వరం బంతయుఁ దిరిగి
యగ్గుహావాశిల నుగ్గుగాఁ దన్ని,
యచ్చోట నను గాన కాగ్రహంబొదవఁ
జెచ్చెరఁ గదలి కిష్కింధకు[5]వచ్చి,
వనచరకో[6]టి కొల్వంగ నున్నట్టి
ననుఁజూచి పలికె వానరులు భీతిల్ల,
ఓరి దుష్టాత్మ! సహోదరుఁ డనుచుఁ
గూరిమి నిను నమ్మి గు[7]హవాత నునిచి
పగఱపైఁ జనిన నాపాటు [8]గన్గొనక
తెగి రాజ్యభారంబు దీర్పవచ్చితివి
చేటు గోరుచు నున్న చెనటివి నీవు[9]
పాటించి నమ్మితి బంధుండవనుచు.[10]

---

1 క. ఖ గ. మెఱయనను దొఱజేసి మించి, మఱదము మెఱయుగొల్చిరి భక్తిమించి 2 ఘ. గెల్చి 3 ఖ॥ యుక్తుఁడై 4 క. ఖ. చ. జ. లలో నీ ద్విపద కానరాదు 5 ఝ కిష్కింధకేతెంచి 6 క. ఘ. చ. ఛ. కోట్లు 7 క. ఖ. గ. ఛ. జ. గుహచెంత 8 క. ఖ. ఘ. చ. ఛ జ. ఝ. పాటుగైకొనక 9 క. నిన్ను 10 ఖ. గ. ఘ. చ. చేటు గోరుచునున్న చెనటి నెవ్వాఁడు, పాటించినమ్మనే బంధువటంచు, జ. బంధుఁడవుగావు, గ. బంధుఁ డనుకొంటి.

ద్రోహివి నినుఁ బట్టి త్రుంపక రోష
దాహంబు తీఱదు తపనజ నాకు,
అని పల్కి నాపత్నియగు రుమాకాంత
గొని నా ప్రధానులఁ గొట్టి నాతోడ
కదనంబు సేయ నక్కడ నిల్వలేక
[1]కొదకుచు వచ్చియీకొండ నెక్కితిని
ఈ కొండ [2]యవ్వానరేశ్వరుఁ డెక్క
రాకుండ శపియించె రఘురామ తొల్లి
[3]యనఘుఁడైన మతంగుఁడను మహామౌని
యనినసుగ్రీవున కనియె రాఘవుఁడు.

వ. [4]ఏమికతంబున వాలికీకొండ నెక్కరాకుండ మతంగుండు శపియించెనని యడిగిన రామచంద్రునకు [5]కపిచంద్రుం డేమనుచున్నాఁడు.

అటతాళము. [6]

అసురవీరుఁడు గలఁడు దుందుభియనఁగనొకఁడు, నిర్జర
విసరమును బలుమాఱు గెలిచిన విజయశాలి.
అనఘ వాఁడొకనాఁడు మహిషంబగుచువచ్చి, వారిధి
ననికిఁబిలిచినఁ జాల భయపడి యంబురాశి.
ఘనతరంబగు రత్నజాలము కానుకిచ్చి, వలికెను
దనుజవల్లభ వెఱతు నీతోఁ దలపడంగన్.

---

1 ఖ. చ. కొదకక. 2 క. ఖ. ఘ. ఛ. యవ్వానరేంద్రునకెక్క. 3 గ. ఘ. ఛ. అనఘాత్మమాతంగుఁడను. 4 ఖ. ఘ. ఛ. జ. ఈపర్వతము వాలికెక్కరాకుండ నేమికతంబున రఘు ఈకొండ యవ్వాలికెక్క రాకుండ నేమి నిమిత్తంబున 5 రఘు. సుగ్రీవుండేమనుచున్నాఁడు. 6 చ. గంభీరనాట రఘు. త్రిపుట.

ఈజగంబున వింధ్యపర్వత మేమొకాని, నీతో
నాజికెంతటి [1]వాఁడుగావలె నసురవర్యా.

వ. అనినవిని [2]ధైర్యగుణా వంధ్యంబగు వింధ్యంబు కడకేఁగి తన సత్త్వంబుఁజూపెనట యెటువలెను.

అర్ధచంద్రికలు.[3]

శృంగములఁ [4]బడఁబొడిచె నగ్గిరి శృంగములను
పాదములఁ బడఁదన్నె నగ్గిరి పాదములను
గండములఁ బడఁద్రోచె నగ్గిరి గండములను.

ద్విపద. అపుడు చిత్తంబులో నతి భీతినొంది
విపుల సంభ్రమముతో వింధ్యాద్రి విభుఁడు
దనుజ వల్లభునకుఁ దనయంతఁ గల్గు[5]
ఘనతరవస్తువు ల్కానుకలిచ్చి
దానవాధీశ! నాతరమె నీతోడఁ
బూని కయ్యముసేయఁ బోయి వేగంబె
అసమాన [6]బలశాలియగు వాలితోడఁ
గసిదీర యుద్ధంబు గావింపు మతఁడు
నీకు మార్పడి పోరనేర్చు నటన్నఁ
జేకొని వాఁడు కిష్కింధకు వచ్చి[7]

---

1 క. ఘ. చ. ఛ. వారురావలె 2 క. గుణాఢ్యవంధ్యంబగు ఛ. గుణ వంద్యంబగు 3 చ. రాగంపాడి........4 అచ్చులో 'పడ'యను పదములేదు 5 ఖ. ద. నున్న 6 గ. ఘ. చ జను 7 ఝ, కిష్కింధకేతెంచి.

గుహలెల్ల ఘూర్ణిల్ల కొండలు డుల్ల
మహి [1]తల్లడిల్ల సామజములు [2]డిల్ల
ననిసేయఁ బిలచిన నసురేంద్రు [3]మీఁద
వనచరమండలేశ్వరుఁడు కోపించి.

అటతాళము.[4]

రోషమున గుహ వెడలి శైలవిరోధిసుతుఁడు, మహిష
వేషమునఁ బొలుపొందు దానవవిభునిఁ జూచి,
రెండు కొమ్ములు [5]పట్టుకొని పోరుండ నాఁగి[6], కపినా
థుండు [7]మాయాదైత్యు మహిఁబడఁద్రోచి చంపెన్.
లీల మీఱఁగఁ జంపి వానికళేబరంబున్, దన్నెను[8]
జాలఁ బౌరుష మొప్ప నొక యోజనము పోవన్.
[9]తన్నినప్పుడు దానవునిరక్తంబు వచ్చి, మొంఁడుగ
[10]నిన్నగేంద్రము మీఁదఁ బడిన సహింపలేక,
బల్లిదుండు మతంగముని శాపంబొసంగెన్, వాలికి
నెల్లకాలం బిమ్మహీధర మెక్కకుండన్.
ఆకళేబర మంతదూరం బరుగఁ జిమ్మెన్, వాలికిఁ
గాక చెల్లునె యన్యులకు రాఘవనృపాలా.

వ. అని పలికి యాకళేబరంబు డగ్గఱకు [11]రామచంద్రుం
దోడ్కొనిపోయి సుగ్రీవుం డేమచుచున్నాఁడు.

---

1 క. ఖ. ఘ. చ. మహిపెల్లగిల్ల. 2 క. ఖ. గ. చ. డుల్ల 3 గ. తోడ
4 చ. ఆహిరిరాగం జ. ఝ. త్రిపుట 5 ఖ. పట్టిమటి 6 అ. పోరుండవాని
7 ఖ. మూర్కొని 8 ఝ. చిమ్మెను 9 ఝ. చిమ్మినప్పుడె 10 ఝ. నిమ్మహీ
ధరముపై 11 క. ఖ. ఘ. జ. రఘుపతిని

ఝంపె.

[1]ఇదిమొక్క యోజనము హెచ్చుగాఁ జిమ్మె నీ
పదపద్మయుగమునకు బలిమిగలదేనిఁ
వాలికంటెను నిన్ను పరబలాధికుఁ డనుచు
జాల నమ్మఁగవచ్చు జనపాల తిలక.
[2]చెలువొంద నిటుసేయఁ జేరు ధైర్యమునాకు
బలకాంక్ష చేకూరు భక్తిచే నిపుడు.

గీ. అనినవిని రాఘవేశ్వరుఁ[3]డలఁతినవ్వు
నెమ్మొగంబునఁ జిగురొత్త నిలిచి పాద
వనరుహాంగుష్ఠమున జిమ్మె దనుజవరుని
[4]సముదితాంగంబు పదియోజనములఁ[5] బడగ.

వ. ఇవ్విధంబునం దుందుభికళేబరంబు తన [6]బొట్టనవ్రేలఁ బది
యోజనంబుల పొడవు బడఁజిమ్మి నిలిచిన రామచంద్రునితో
సుగ్రీవుం డేమనుచున్నాఁడు.

[7]త్రిపుట.

నరవరోత్తమ వాలిచిమ్మెను నాఁడు దైత్యకళేబరంబున
నరయనున్నవి రక్తమాంసము లధికముగను.

---

1 క. గ. ఘ. చ. ఇది యోజనంబునకు హెచ్చుగా నటుకు నీ, పద
పద్మమున జిమ్మె బలిమిగలదేనిఁ 2 క. ఖ. ఘ. చలలో నీ చరణము లేదు.
3 జ. ఝ. అలరి నవ్వు, మొలక మొగమునఁజిగురొత్త 4 క. ఖ. సమధికా
5 గ. ములపొడవు 6 ఖ. బొటమనవ్రేల 7 చ. ఆహిరి.

చిమ్మితివి నేఁడస్థి మాత్రము చిక్కియున్నదిగాన[1] మిక్కిలి
నమ్మలేనే[2] నధిక బలుఁడని నరవరేణ్యా
ఇట్టిసంశయ మడంగుటకు నా యిచ్చ నొక్కవిధంబు దోచెను
గట్టిగా వినిపింతు నది విను ఘనతమీఱఁగ.

అటతాళము.

జోడు [3]గూడక వక్ర[4]గతులగు నేడుతాళ్ళఁ, సరిగాఁ[5]
గూడఁ గాఁగిటఁ [6]బట్టి యాకులఁగోయు వాలి
తరువు లేడును గాఁడ నొక యస్త్రంబు దొడిగి, యేసిన
వరబలాధికుఁడనఁగ[7] వచ్చును వాలికంటెఁ[8]
అనుచుఁ బలికిన నవ్వి రాఘవుఁడమ్ము దొడిగి, యేసెను
[9]ఘనతరంబగు నేడుతాళ్ళను గాఁడి పాఱఁ
తరువు లేడును గాఁడి యాభూధరము గాఁడి, శేషుని
పురము [10]గనుఁగొని శరము గ్రమ్మఱఁ బొదికివచ్చెఁ.

వ. అప్పుడు రామచంద్రునకు సుగ్రీవుండు సాష్టాంగదండప్రణా
మంబు సమర్పించి యేమని [11]కొనియాడుచున్నాఁడు.

---

1 గ. ఘ. కాక 2 క. ఖ. గ. చ. నిను 3 ఖ. బాయక 4 చ. ఛ. వక్రమ
గుఁనీ 5 క. ఖ ఘ. చ. ఛ. నొకపరి 6 గ. జేర్చి 7 క. ఖ. ఘ. చ. దగునిను
8 పిదప క. నీ యమోఘశరంబు రయమున నిగుడ జేసి, నామది, పాయకుండెడి
భయము మాన్పుము భానువంశా 9 చ. ఘనబలంబున 10 ఖ. గైకొని 11 గ.
స్తుతింపుచు ఘ. ఏమని స్తోత్రంబు సేయుచున్నాఁడు చ. కీర్తింపుచున్నాఁడు.

జంపె.[1]

భుజవినిర్జితతాల బుధవిహంగరసాల
రజనీచరాభీల రామభూపాల
దివిజనార్చనలోల తేజోబలాభీల
[2]రవివంశసంశీల రామభూపాల
సమరాగ్ర జయశీల శత్రుజనవాతూల
రమణీయ గుణజాల రామభూపాల.[3]

అని [4]మఱియు సుగ్రీవుండేమనుచున్నాఁడు.

త్రిపుట.[5]

దేవ నీమహిమంబు తెలిసియుఁదెలియనైతిమనంబులోఁ బ్ర
జ్ఞా విహీనుఁడనైతి మిక్కిలి జడుఁడనైతిఁగా.
[6]నీకె యాశరలాఘవము దగు నీకెతగు నీ చిత్రమహిమము
లోకులకు లే దఱయఁగా నేలోకములను
కరుణతో నానేరమంతయుఁ గాచి [7]యాపదలెల్ల దీర్చియుఁ
బరమపావన యేలు ననునీబంటుగాను

1 చ. రామప్రియ 2 క. ఖ. ఘ. ఝ. రాజధర్మవిశాల 3 క. ఖ. గ. ఘ. చ. అని మఱిన్నేమనుచున్నాఁడు 4 చ. ఆహిరి 5 ఘ. జయ శుభాకర రామ జయముత్తమాకామ (ఛ జయజయోత్తమకామ.) జయభూపతేరామ జయకృపాసీమా 6 క. ఖ. గ. ఘ. చ. ఛ. లలో నీ చరణము లేదు. 7 గ. చ. నాపగలెల్ల.

(4) [1]శరణుఁజొచ్చిన వానిఁగాచుట జానకీపతి యుత్తమంబగు
వఱలుఁగావున నన్నుఁగావుము వాలి యెదుర్ర.

(5) నిన్ను నమ్మితి నన్నుఁగావుము నిక్క మిలనాదైవమైతివి
సన్నుతింపఁగ నెంతవాఁడవు సరసిజాక్షా.

వ. అని సన్నుతించిన సుగ్రీవునిం జూచి శ్రీరామచంద్రుండు
దయారససమన్వితుండగుచు నేమనుచున్నాఁడు.

తే. [2]పొమ్ము సుగ్రీవ కిష్కింధపురమునకును
వాలితోఁగూడ యుద్ధంబు లీలఁజేయు
నాను శరముల నాతని నమరద్రుంచి
నిఖిల వానర రాజ్యంబు నీకు నిత్తు.

వ. అనిపంపి తానును వెంబడి లక్ష్మణసహితంబుగా వచ్చి
యొక్క వృక్షంబుచాటున నుండెనక్కా డెటువలెనుండెను.

ద్విపద. [3]దినకర తనయుండు దేవేంద్ర తనయు
ననిసేయఁ బిలచిన నాయింద్రసుతుఁడు

---

1 ఘ. చ. ఛలలో 4, 5, చరణములులేవు.

క. ఖ. గల యందు (4,5) పైవానికి మాఱుగా
దివిజవందిత శరణురాఘవ దేవదేవ మునీంద్రసన్నుత
భువనరక్షణ నన్ను గావుము భూవరేణ్యా.

2 ఖ. చ. ఛ. జ. ఝ. పొమ్మ సుగ్రీవా కిష్కింధకుఁబోయి వాలి
తోడ యుద్ధంబు సేయుచుండుము. మదీయశరఘాతంబున వాలిని ద్రుంచి,
నిఖిలకపిరాజ్యంబు నీకుఁ బట్టంబుగట్టెదు, అని వచనము గలదు. 3 ఖ. ఘ. చ.
దినకరసుతుఁడేఁగి దేవేంద్రతనయు.

కినుకతో వచ్చి సుగ్రీవుని బొమ్మ
తన ముష్టిఁబొడిచినఁ దపననందనుఁడు
జడియక యొకమహాశైలశృంగంబు
వడి మీఱఁగొనివచ్చి వాలిపైవైవ
బలభేది సుతుఁడది పగులంగఁ దన్ని
జలజాప్తసూను మస్తక మఱచేత
మొత్తిన నొక్కింత మూర్ఛిల్లి తెలిసి
యత్తఱి సుగ్రీవుఁ డచలేంద్ర మొకటి
పెకలించుకొనివచ్చి భీకరధ్వనులు
ప్రకటించి దేవతాపతి పుత్రునేయ[1]
దానిచేఁ గడు నొచ్చి దశకంఠువైరి
భానుజుఁ జొరఁబడి పట్టుకపోదువ
[2]బలమఱి రఘురాముపైదృష్టి సలఁడు[3]
సొలవక దిక్కులు చూచుచునుండె.

వ. [4]ఆయవసరంబునస్మత్కుఁబట్టునుఁడి [5]రామచంద్రుం
డేమని వితర్కింపుచున్నాఁడు.

---

1 క. ఖ. గ. ఛ. నేసె ఘ. వైవ 2 గ. ఛ. పలుమఱు 3 ఝ. బలు
విడి 4 ఖ. గ. ఘ. చ. అప్పుడు 5 గ. రాఘవేశ్వరుండు.

ఏకతాళము.[1]

ముక్కులు చెక్కులు మూఁపులు వీపుల్
ప్రక్కలు పిక్కలు బరులును దరుల్
స్వరములు శిరములు జానులు పీనుల్
కరములు నురములు కాళ్లును వ్రేళ్లన్
[2]ఎక్కువతక్కువ[3]లింతయు లేకన్
ఒక్కరూపమున నున్నవి చూడన్.

గీ. ఏర్పరింపఁగ రాకున్న నితఁడు వాలి
యితఁడు సుగ్రీవుఁడని యెట్టులెఱుఁగవచ్చు
నెవ్వఁడీల్గునో తోడిఁబడ నీయమోఘ
సాయకంబేయ నని రాముఁ డేయకుండె.

వ. అంత నొక్క విధంబున వాలిచేత విడిపించుకొనివచ్చి ఋశ్య మూక పర్వతం[4] బెక్కి తన్నుఁ జేరవచ్చిన రామచంద్రునితోఁ దలవంచుకొని సుగ్రీవుం డేమనుచున్నాఁడు.

---

1 చ. సౌరాష్ట్రి జ. రేకులు ఝ. అర్ధచంద్రికలు 2 ఖ. గ. ఘ. చ. ఛ. లం, దీపాదము గానరాదు 3 క. లేమియును నెఱుఁగక 4 ఖ. ఘ. బెక్కె నట రామచంద్రుండు దన్ను జేరవచ్చిన

త్రిపుట.[1]

దేవనమ్మితి [2]నిన్నుఁ గరుణాదృష్టిఁజూచెదవనుచు [3]నయ్యో
  కావవైతివి వాలిచేతను గాసి[4]వడఁగా
నిజము పలికితి వాలిఁ జంపెద నిన్నుఁగాచెదనంచు నయ్యో
  భుజబలోన్నత యింతలోనే బొంకఁదగునే
ఇనకులుండవు సత్యసంధుఁడ వీవు బొంకితివనఁగ[5] వచ్చునె
  యనఘ యిటువలె నగుట నాపుణ్యంబుగాక.[6]

ద్విపద. అనిన సుగ్రీవున కనియె రాఘవుండు
వనచరోత్తమ యేల వగచెద వింక[7]
వారక [8]చూడఁగా వాలిరూపంబు
నీరూపమొక్కటై [9]నియతితో నుండ
నేయ కుండితి నింతె యిమ్మహాఘోర
సాయకంబెవ్వని జంపునో యంచుఁ
గరమొప్పనట్టి యీ గజపుష్పమాల
ధరియించిపోయి యుద్ధము సేయుచుండు
[10]మిప్పుడేమియుఁ జెప్పనేల సుగ్రీవ
యప్పుడు చూడు నాయంతరంగంబు.

---

1 చ. ఆహిరి 2 ఖ. చ. నన్ను 3 జ. కటకట 4 క. పడితిఁగా. 5 ఝ. జెల్లునె 6 గ. గాదె 7 క. ఖ. ఘ. చ. వింత 8 ఖ. ఘ. చూచిన 9 క. ఖ. గ ఘ. చ. జ. ఝ. నెజితోడనున్న

10 ఖ. ఘ. ఝ. ఇపుడేమియును జెప్పనేల సుగ్రీవ
యపుడు చూచెదవు నా యంతరంగంబు

నావుడు రఘురామునకు జాగిమ్రొక్కి
[1]భూవిభుఁడిచ్చిన పుష్పదామంబు
గళమున[2]నిడిపోయి కమలాప్తసుతుఁడు
బలభేదినందను బవరమ్మునకును
బిలిచిన విని రోషభీషణాకార
కలితాత్ముఁడై వాలి కడు నవ్వి పలికె.

అటతాళము.

చంపఁజాలక విడిచిపెట్టిన నరకు గొనక, పీఁడొక
తెంపుగల మగవానివలెనే తిఱిగివచ్చెన్
వీని నిఁక మఱి ప్రాణములతో [3]విడిచిపెట్టం, జెల్లదు
పూని చంపెదనంచు నంతఃపురము వెడలెన్
తార యడ్డమువచ్చి నయమరుదారఁ బలికెన్, విజయో
దార యేటికి బోయెదవు రవితనయుమీఁదన్
నిన్ననీచే భంగపడి చెడి [4]నేడువచ్చునె పోఁకిన్, తిఱిగియు
పన్నతనమున నొక్కబలియుని ప్రాపులేక
అనఘు యంగదుచేత నొకకార్యంబు వింటిన్, దశరథు
పనుపునను రాఘవుఁడు కాననమునకు వచ్చెన్.[5]

---

1 ఝ. భూవరు 2 ఖ. గొని 3 ఘ. నాకుఁజెల్లగు 4 చ. నేఁడు నీతో ననికివచ్చుట 5 పిదప. క. ఖ. చిత్రకూటాచలమునందు విచిత్రముగను, జనకుని
పుత్రియును లక్ష్మణుఁడు భూపతి పొలుపుమీఱఁగ
సుప్పనాతిని ముక్కుగోసిన సొరదినదియు, ఖరునకు
జెప్ప, దైత్యులతోఁడవచ్చెను చెనటియసుర
వారిజంపె సురారి బంపగవచ్చె మృగమై వచ్చిన
మారిచుండను దైత్యుఁజంపెను మనుజవిభుఁడు.

వనితఁగోల్పడిపోయి యలదశవదనుచేతన్, దినకర
తనయుఁ[1]గైకొని బాసలిడెనట నిను వధింపన్
ఆమహాత్ముఁడు మనుజమాత్రుండనఁగరాదు, త్రిభువన
ధాముఁ డచ్యుతుఁ డతని [2]గెలువగ దరముగాదు
[3]రమణతో సుగ్రీవునకుఁ గపిరాజ్యమిచ్చి, గొబ్బున
సమరభీకరుఁడైన రాఘవు శరణుసొరుము.[4]

వ. అని పలికిన చిఱునవ్వునవ్వి యప్పీరాగ్రగణ్యుండు[5] తారతో నేమనుచున్నాఁడు.

జంపె.

గతిలేకపోయి రాఘవు[6]మఱుఁగుఁజొచ్చె రవి
సుతుఁడు [7]నాకేమిటికి సుదతి యీగోఁత
ననువంటి బలసమేతుని విడిచి చేపట్టి
వినతనూజుని రాముఁ డేసేతిపరుఁడు
దశకంధరునిచేతఁ దరుణిఁ గోల్పడినపుడె
దశరథాత్మజు లావు తలఁపనేమిటికి
చాలు నీపనిలేని [8]జోలి యేమిటికి రణ[9]
కేళిఁ జంపెదను సుగ్రీవు[10]నిదెపట్టి.

ద్విపద. అనితార మదిలోని యడలు వారించి
ఘనగతి కిష్కింధ కదలి యేతెంచి

1 ఝ. గనుగొని 2 గ. చ. గెల్వను 3 ఖ. రమణరో 4 ఖ. బొందు
5 ఖ. ఘ. చ. వీరాగ్రణి 6 ఖ. శరణు 7 ఘ నాకేటికి 8 చ. ఛ. జాలి
9 గ. ఛ. ఏటికి సమర 10 క. సుగ్రీవుచే.

యుగ్రనిశ్శ్వాసముల్ హుమ్మని వెడల
సుగ్రీవు ముందఱ శూరతఁ బలికె
నోరి నాతో నిన్న యుద్ధంబు సేసి
[1]పాఱియు నిపుడేల కఱతెంచితీవు.
నీతియు సిగ్గును నెఱయంగ విడిచి
[2]యేతెంచితివి శిరమిదే త్రుంచువాఁడ
[3]నిలునిలుమని గర్వ నిర్వాహ మహిమ
తలపడి ఘోరయుద్ధము సేయ[4]తరిని
వాలిశౌర్యమునకు వడి నిర్వహింపఁ
జాలక భీతుఁడై జలజాప్తసుతుఁడు
వడిచెడి పాఱిపోవను గాళ్లురాక[5]
[6]తడఁబడఁగా నింక తడయరాదంచు
మెల్లసచేరి[7] సౌమిత్రిచేనున్న
విల్లందుకొని రామవిభుఁడెక్కుపెట్టి
యురగేంద్ర నిభమైన యొకదివ్యశరము
తిరమొప్ప సంధించి తెగనిండఁ[8]దిగిచి
వానరాధీశ్వరు వక్షస్థలంబుఁ
బూనిక గుఱిసేసి పొంచి యేయుటయు
ననలకీలలు గ్రమ్మ నమ్మహాశరము
చని వాలిఱొమ్ము నెచ్చని నెత్తురొలుక,

---

1 క. ఖ. పాఱి యెప్పటివలె పాఱుదెంచితివి 2 క. ఖ. ఏతెంచుటను శిరంబేఁ ద్రుంచువాఁడ 3 చ. ఛ. నిలునిలువిూయని నియతితోఁబలికి 4 ఖ. చ. నపుడు 5 గ. లేక 6 ఛ. తడబడుచో 7 క. ఖ. లేచి 8 క. ఖ. దీసి

[1]సరికట్టె నవ్వు డాశక్రనందనుండు
శరము తోడను గూడ జగతిపై వ్రాలె.

గీ. తరువు లేదు గాండి డగ్గరి గిరి డుల్చి
జగతి[2]గాండి యురగ జగతి[3]గాండి
[4]దూనరు వచ్చునట్టి మనుజేశు బాణంబు
ప్లవగనాథుం [5]దూటి పాఱదయ్యె.

వ. [6]అంతందన్నుం జేరవచ్చిన రామచంద్రువంకం జూచి వాలి యేమనుచున్నాండు.

త్రిపుట.[7]

నాయమెఱుంగక చంపితివి నరనాథ పాపముం గట్టుకొంటివి
బోయవింతియె కాక నీవొక భూమిపతివా.

బ్రాంతి యయ్యెనె సకలధరణీ భారనిర్వహణైకభుజునకుం
గ్రోంతిమాంసంబేల [8]తలంచితి క్రూరబుద్ధిన్.

అన్నదమ్ములు మేము మాలో నలిగిచిత్తములోనం[9]బోరుచు
నున్ననీకుం బ్రసక్తిగలదే యొకని దునుమన్

ఏవగింపక మానివయ్యును హింసంజేసితి[10]వదియు దొంగిలి
భూవిభుండవుగావు తపసివిగావునీవు.

తప్పుగలిగిననాజ్ఞవెట్టను[11]తగునుభరతేంద్రునకున్యాయము
తప్పి[12]నీకు వధింపంజెల్లునె [13]తపసివర్యా.[14]

---

1 చ. సరిగట్టు 2 ఖ. ఘ. నాటి 3 ఛ. జూచి 4 గ. మగుడిదూనరువచ్చు 5 క. దుస్సి 6 ఖ. ఛ. అప్పుడు గ. చ. అయ్యవసరంబున ఘ. అని 7 జ. జంపె 8 క. క్రోంతి 9 ఛ. బొగులుచు 10 క. వకట 11 ఖ. ఘ చ. ఛ. తగవు తగును ధరణీంద్రునకు న్యాయము 12 ఖ. నీవు 13 ఖ. వయ్యుక్.

వ. అని మఱియు[1] నేమనుచున్నాఁడు.

జంపె.

కరుణాపయోధి రాఘవుఁడు ధర్మాత్ముఁడని
[2]నరులెంచఁగాఁ గాక నమ్మినానె నిన్ను
బలిమిగా నీవింత పాపకర్మంబునకు
[3]తలఁచు టే నెఱుఁగ కేంతయు మోసపోతి
ననుఁ[4] బేరుకొని పిల్చి నామొఖాముఖి నిల్చి
జననాథ పోరాడి చంపలేవైతి
పొంచివేసితి రామభూపాల [5]కులధర్మ
మెంచుకోలేవైతి [6]వెంత చేసితివి
శ్రీరామ నీరామఁ జెఱఁగొన్న రావణుని
వారధుల ముంచితిని వాలమునఁ[7] జుట్టి
ఒకమాట నాకుఁ [8]జెప్పక పోయితివి గాక
[9]సకలదైత్యుల దున్మి జానకినిదేనె.

వ. [10]అనిన రామచంద్రుండు వాలితో నేమనుచున్నాఁడు.

---

1 ఖ. ఘ. చ. ఛ. మరిన్నేమనుచున్నాఁడు. 2 క. ఖ. నరులెంచుకో గాను నమ్మితినినిన్ను 3 జ. గడిగట్టుకొనుట యెఱుఁగక మోసపోతి 4 గ. ఘ. నాపేరకొనిపిల్చి 5 ఖ. ఘ. నృపధర్మ 6 గ. వింత 7 గ. ఘ. చ. గట్టి 8 క. చెల్పకపోతివిటుగాక 9 క. ఛ. యంత దైత్యులిదునిమి యవనిజను దేనా ఒకమాట నాతోడ నొనరంగఁ జెల్పవైతకట రావణునినిమి యాసీతఁ దేనె 10 క అనినవిని రాఘవేశ్వరుఁడు ఘ. రామచంద్రుఁడు.

జంపె.

(1) ఏలకపివర్య! యీపాలుమాలినమాట
లోలి నాడెదు[1] శౌర్యశాలివై యుండి

(2) రోసమున నిజసోదరుని యాలిగైకొన్న
దోసకారివి నిన్ను ద్రుంపనే[2] తగవు

(3) పరమధార్మికుఁడైన భరతవిభు పంపునను
[3] జరియించుచును దోషకరుఁ జూడఁగలము.

(4) పొంచి యేసితి వంటి భువిలోన మృగములను
పొంచి [4] యేయకయున్నఁ బోవె దర్పులకు

(5) [5] ధర్మమే జయమనుచుఁ దలఁపనేరని ఘోర
దుర్మార్గులకు బ్రతుకు దూరమై చనదె.

వ. అని పల్కుసమయంబున వాలి మూర్ఛాగతుండయ్యెనట[6] యెటువలెను.

ద్విపద. అంతనావృత్తాంత మగచరుల్గొంద[7]
అంతఃపురంబున కరిగి వేగంబె

---

1 చ. కార్య 2 క. ఝ. ద్రుంపనేతగును 3 క. చ. చరియింపుచుండి దోషము చూడఁగలమే. క. ఖ. ఘ. చ. చరియించుచేము దోష ము చూడ గలమా. 4 ఖ వేయక 5 చలో 2, 3, చరణములు లేవు. కడపటి చరణము క. ఖ. గ. ఘ. చ, ఛలందు లేదు 6 చ. నప్పుడెటువలె నుండెను 7 ఘ. అగ చరుల్గొంచు.

తారతో వినుపింప ధైర్యంబు వదలి
దారుణంబగు మూర్ఛ దద్దయు మునిఁగి
మెల్లనఁ దెలిసి యామినాక్షిహస్త
పల్లవంబులు[1] సాఁచి పావట చెదర
వడి[2] మోదుకొనుచును వాలుఁగన్నులను
వడియు[3] బాష్పజలంబు వఱదలై పాఱ
నడుగులు తడఁబడ [4]నఱుపేదనడుము
గడగడ వడంక ముక్తామణుల్ రాల
పెనఁగొన్న పెన్నెరు ల్విఱుఁదుపైఁ[5] దూలఁ
జనుదెంచి జీవితేశ్వరుమీఁద[6] వ్రాలి[7]
ఎలుఁగెత్తి బెట్టుగా నేడ్చి ప్రాణేశు
తలమెత్తి మెల్లనె తనతొడఁ జేర్చి[8]
పయ్యెద కొంగునఁ బతిముఖాంభోజ
మొయ్యనఁ దుడుచుచు నువిదయిట్లనియె.

అటతాళము.[6]

కపికులోత్తమ కపిశిఖామణి కపివతంసా, నిర్మల
కపికులాంబుధి పూర్ణహిమకర కపివరేణ్యా

---

1 గ. దాచి 2 చ. మొత్తు 3 జ. ఝ. బాష్పంబులు 4 క. నల ఖ. ఘ. ఛ. న ఱి 5 ఖ. ఘ. చ. ఛ. దూగ 6 గ. జీవితేశ్వరునిపై. 7 చ జను దెంచి చనుపైటు జాఱంగవేగ, కదనరంగమునకు కణకతో వచ్చి, వడితోడ జీవితేశ్వరునిపై వ్రాలి. 8 ఝ, తలకెత్తుగా తొడతలగడఁజేర్చి 9 ఖ. జ. త్రిపుట ఝ. జంపె ఆహిరిరాగము.

ఎల్లలోకము లేలునట్టి సురేంద్రునకు బుట్టిన
బల్లిదుండవు నీవు [1]మనుజుని బారిఁ బడితె
అలుక మీఱఁగ రావణాసురు నబ్ధులందుఁ ముంచిన
బలసమున్నతి నేఁడు తొలఁగెనె ప్రాణనాథ
అమృతవారిధి [2]ద్రచ్చి దివిజులనాదుకొన్న మగఁటిమి
సమసిపోయెనె నేఁడు కపికులచక్రవర్తి
[3]రామచంద్రుండు నరుఁడుగాఁడు పురాణపురుషుఁడనుచు [4]నయ్యో
వేమఱును బలవించి చెప్పిన వినకపోతి
ఏమిసేయుదు [5]శోకవారిధి నెట్లుగడతు దైవము
నేమియని పలవించిదూఱుదు [6]నెందుఁజొత్తున్.
[7]క్రాలు గన్నులనీరు వఱదలు గాఁగ నేడ్చు నంగదు
నేల మాన్పవు సుతునిపై దయ యెందుఁబోయెఁ.

వ. [8]అని మఱియు నేమనుచున్నది.

జంపె.

ప్రాణేశ నీవంటి పతి జన్మ జన్మములకు
నేణాంక బింబాస్య [9]కిల గలుగగలదె

1. ఝ. నమజుని. 2. ఛ. దరిచి. 3. ఖ. లో నీ చరణములేదు. 4. క. మిక్కిలి 5. గ. చ. ఛ. సాగరమెట్లు. 6. ఘ. ఈ చరణము లేదు. 7. క. ఖ. గ. ఘ. చ. ఛ. వాలుఁగన్నుల నీరు వరదలువార నేడ్చు. 8. క. ఖ. ఘ. చ. మఱియు న్నేమను ఛ. యందీవచనములేదు 9. ఖ. కేలసిద్ధించు గ. కికనెందు గలుగు జ. కేలగల్గెడిని

కపికులోత్తమ రాయిగాఁబోలు నాగుండె
యిపుడు తుమురై పోవ దేమిసేయుదును
నాపాలి [1]దేవుఁడవు నా ప్రాణనాథుఁడవు
నీ పొందు లేకున్న నే నెట్టు[2]లోర్తు
పలుమాఱు నావంటి పాపాత్మురాలికిని
నెలమి నీ సంసర్గ[3]మేల సిద్ధించు
వనచరోత్తమ నీవు చనినలోకంబునకు
నెనయ వచ్చెదఁగాక యికనుండ[4]గలనే

వ. అని [5]పలికి తన యెదురనున్న సుగ్రీవునిం జూచి తార యే
మనుచున్నది.

జంపె.

భానువంశజుఁడు [6]నీపాలింటి దైవమై
వానరేశ్వరుఁ జంపె వర్ధిల్లు మిఁకను
ఏపాటి పౌరుషము[7] హెచ్చె నిందుల నీకుఁ
[8]బాపమని మదిలోనఁ బరికింపవైతి

1. క. ఖ. దైవమవు 2. క. ఖ. ఛ. నేనెట్లునిలుతు జ. నేనెట్లుగడతు 3. ఖ. మిలఁగలుఁగఁగలదే. 4. ఛ. నుండనేలా ఘ. నొందుగలదే 5. క. శోకావేశఁబున. 6 ఘ. నాపాలి దైవంబైన. ఘ. నీపాలి దైవంబారఘు. 7. ఖ. ఘ. పౌరుషంబెచ్చె. 8. ఖ. ఘ. చ. బాపమేలనిబుద్ధి.

[1]నీకోరినట్లయ్యె [2]సీతపంబీడేటఁ
గైకొని యేలు మీ కపిరాజ్యమెల్లన్.

వ. అని [3]సుగ్రీవునిందూఱి రామచంద్రుఁ [4]గనుంగొని యేమ
నుచున్నది.

త్రిపుడ.

ఆలిచెఱఁగొని [5]పోయినట్టి దశాస్యుఁడుండఁగ నిర్నిమిత్తము
వాలినేటికిఁ జంపితివి రఘువంశతిలకా.
[6]ఇట్టిసాహసకర్మ మెచటికి నేఁగె భరతుఁడు సీమవెడలఁగఁ
గొట్టి రాజ్యము పుచ్చుకొన్నఁడు గువలయేశా.
నాయమేటికిఁ దప్పితివి రఘునాథ జానకితోడనే చెఱఁ
బోయెనే నీరాజనీతియు భూరిమతియున్.[7]
పుణ్యపాపములెఱుఁగ వెక్కడి భూవ[8]రుండవు నీవుతలఁపఁగ
గణ్యుఁడవె గుణహీనుఁడవు నీఘనతయెంత.
ఎన్న నెటువలెఁ బుట్టినాఁడవో యినకులంబుననకట నినురా
జన్నదోషము వచ్చు హాహారి [9]యనఁగ విన్నన్.

వ. అనిపలుకు సమయంబున వాలి, మూర్ఛందెలిసె నప్పుడు
తనసమీపంబున శోకబాష్పకలితనేత్రుండయి తలవంచు
కొనియున్న సుగ్రీవునిఁజూచి యేమనుచున్నాఁడు.

---

1. గ. నీకోర్కెసిద్ధించె. ఖ. ఘ. చ. లలో నీచరణములేదు. 2. క. నీతపంబీడేరె. 3. క. ఖ. ఘ. ఇవ్విధంబునందూలవాడి ఛ. ఇవ్విధంబున పలికి 4. ఖ. చ. ఛ. మొగంబు చూచి 5. ఘ. చనినయట్టి దశాస్యుడుండగ. జ. దశాస్యుఁజంపక. 6. జ. ఇట్టిసాహసకర్మకని నిన్నెలమి భరతుఁడు సీమవెడలఁగ, గొట్టిరాజ్యము బుచ్చుకొనఁడా కువలయేశా. ఛ. ఇట్టి సాహసకర్మఁ డనుచును నెంచి భరతుఁడు 7. పిదప. ఖ. ఘ. చ. అనిమతినెన్నమనుచున్నది. త్రిపుట. 8. ఛ. విభుండవు. 9. (అన్నిటను) యనకయున్నన్. అని కలదు.

జంపె.

పగపేల సుగ్రీవ వైరమెల్లను దీఱె
జగమెఱుంగగ రామచంద్రుచే నిపుడు
రమ్ము సూర్యతనూజ రాజులను మదిలోన
నమ్మకుము వారిమన్నన లస్థిరములు
రామవిభుతోడ మును పేమి చేసెదనంటి
వామాట చెల్లించి యతనికృప [1]నొందు.
దినకరాత్మజ నాకు దేవేంద్రుఁడిచ్చె నీ
కనకమాలికఁదాల్లి కడుసంతసిల్లి.
ఇది గళంబునఁబాల్చి యెల్ల కపిరాజ్యంబు
పదిలుండవై యేలు బహువత్సరములు.
[2]అంగదుఁడు బాలకుండ అయుఁడేమియు నంత
రంగమున దయయుంచి రక్షింపు మితని.
మా నేరములఁదలచి మదిలోనగోపింప
కీ విసువునీడేర్పు మితఁ [3]డెనీసుతుఁడు.

వ. అని పలికి సుగ్రీవునకుఁ దనమెడనున్న కంఠమాలికనిచ్చి వెక్కసంబుగా శోకభరంబున వెక్కి వెక్కి యేడ్చుచుం దన మొగంబు చూచుచున్న యంగదునిజూచి వాలి యేమను చున్నాఁడు.

---

1. గ.బడయుము. ఘ. చ. ఛ. బొందు 2. (అ) అంగదుఁడు బాలకుండ గుగానసీయంత 3. చ. ఇతఁడు.

జంపె.

ఓతనయ [1]శోకించుచుండ నీ కేమిటికిఁ
　　ప్రీతి సుగ్రీవుండు పినతండ్రిగాఁడే
నీమీఁదఁ గడు ప్రేమ నిను జాల మన్నించు
　　నామాఱుగాఁడె యీ నలినాప్తసుతుఁడు
ఏమఱక సుగ్రీవుఁ డేమికార్యముఁ జెప్పఁ
　　దామసింపక చేసి తండ్రి [2]కృపఁబొందు
అన్న యిన్నాళ్లవలె [3]నాగడంబులు సేయు
　　కెన్న నెవ్వరికైన హితమాచరింపు[4]
ప్రతిలేని [5]కపిరాజ్యపట్టంబు నినుఁగట్టె
　　సుతుఁడ [6]నీవిభవంబు సూడలేనైతి.

ద్విపద. అని కుమారుని దేర్చి యవనీశ మౌ[7]ళిఁ
గనుఁగొని పలికె నా కపిచక్రవర్తి
యో మహాత్మ దయాపయోనిధి రామ
భూమీతలేశ నా పుణ్యమెట్టిదియో
నీచేత మృతిఁబొంద నేఁడు [8]నాకబ్బె
నాచారపరులకు నందగారాని

---

1. ఘ. చ. శోకింపకుడుగు. ఛ. శోకింపుజోలి 2. జ. ఝ. శుభమొందు 3. ఖ. ఘ. చ. ఛ. జ. ఝ. నాగాత్యములులేక 4 క. ఖ. ఘ. ఝ. హితము గావించు. 5. జ. ఝ. యువ. 6. చ. ఛ. సుతుఁడ, యావిభవంబు 7. గ. మౌని 8. గ. తుర్యాశ్ర, మాచారపరులకు ఝ. బుష్యాశ్ర, మాచార.

[1] వైకుంఠమెదురుగా వచ్చెనిచ్చటికి
గైకొంటి నా పాతకములెల్లఁ బాసె
నేను ధన్యుఁడనైతి [2] నిహపరంబులకు
భానువంశాధీశ భవనాశ రామ
ప్రాణముల్ నిర్వహింపవు మేన నింక
బాణంబు తీయవే పార్థివోత్తంస
నావుడు రామభూనాథుండు చేరఁ
[3] గావచ్చి నిజభుజాగర్వంబు మెఱసి
కపికులాధీశు వక్షము [4] గాఁడియున్న
విపుల [5] సాయక ముద్దవిడి పెల్లగించె
నప్పుడు రఘురాము నాత్మలో నిల్పి
యొప్పగా నింద్రజుఁ డూర్ధ్వలోకమున
కరిగె నావేళఁ దారాదికామినులు
గురుతరధ్వనులతో గుంపుగా నేడ్వ
నంగదుఁ డధికశోకాంధకారమున
[6] బ్రుంగుఁడై నేలపైఁ బొరలంగఁజొచ్చె.

వ. అప్పు డయ్యంగదుని శో[7]కంబు భరింపలేక సుగ్రీవాదివానరులు మహారోదనంబు చేసి రక్కోలాహలంబు మందరమథితమహార్ణవంబు ఘోషంబు ననుకరించె [8] తదనంతరంబ.

1. జ. ఝ. వైకుంఠపదము నిర్వ్యాక్రంబుగాఁగ. 2 క. ఖ. ఇహపరంబులను ...చలం దీచరణము లేఁగ. 3 క. ఖ. గావచ్చి నిజభుజాగర్వతుర్వార, త్రైలోక్యరక్షణాధార ... ప్రశస్తి నెలమి బెంపగుచట్టి నిజహస్తమునను కపికులాధీశు. 4. గ... 5. ... సాయకము బల్విడి, ఛ. కేల్పడి 6. అ. క్రుంగుచు నేలపైఁ ద్రుళ్ళంగఁజొచ్చె. 7. ... శోకంబునకు ధరింపలేక. 8 ఖ. నప్పుడేటువలె మండెను.

Acc No. 10007
V. R. NARLA MEMORIAL LIBRARY
V. R. NARLA
D. P. L.
Acc. No.

క. తారాది సతుల శోకము
వారించి కుమారుఁ దేర్చి వాలికిఁ [1]బరలో
[2]కారోహణాది సత్క్రియ
[3]లారవితనయుండు రాము [4]నానతిఁ జేసెన్.

వ. అంత నా రామచంద్రుండు కపిసేనలం బిలిపించి సుగ్రీవునిఁ దోడ్కొనిపోయి కిష్కింధలో రాజ్యపట్టంబు గట్టుఁ డంగదు యువరాజ్యపట్టంబు గట్టుండని యానతిచ్చి పంపిన కపివరులు రవిసుతుని పురంబునకు దోడ్కొనిపోయి రప్పుడు పురజను లేమనుచున్నారు.

జంపె.

కటకటా! యేల నిష్కారణముజంపె నీ
కుటిలునకుఁగా వాలిఁ గువలయేశ్వరుఁడు
చెవినిల్లుగట్టుకొని చెప్పి చంపించె నీ
రవి[5]సుతుండే ద్రోహి రాముఁడే మెఱుఁగు
ఎవ్వరును జంపింప రీ పాపకర్ముఁడే
క్రొవ్వి చచ్చెను తార, [6]కొడుకు వర్ధనఁగన్
దశరథాత్మజుతోడ తగునె వైరము హస్తి
మశకాంతరము వెఱ్ఱిమర్కటముగాక.
మన కేమిటికి వాలి యినతనూజుఁడు మేలు
జనులపాలిఁటివాఁడు శాంతవర్తనుఁడు.

---

1. ఝ. వాలికినంతం, గూరిమిఁ బరలోకక్రియ. 2. ఘ.చ. కారోహణ కారణక్రియ ఛ. కారోహణవారిక్రియ 3. జ. తారాతనయుండు 4. గ. ఝ. ననుమతి 5 ఘ. తనయుఁడె 6. క. బ. ఘ. తారగోడు గుములంగన్.

వ. అని పలుకు సమయంబున సకలవానరులు కిష్కింధలో
బట్టంబుగట్టిరట యెటువలెను.

[1]అర్ధచంద్రికలు.

స్వర్ణకుంభములందు గంగాజలము దెచ్చి
అంబుజాప్త తనూజు నభిషేకంబుసేసి
ఫాలదేశమునందు బంగారు పట్టముగట్టి
యునిచి రర్కతనూజు సింహాసనమునందు.

వ. తదనంతరంబ యంగదునకు యువరాజ్యపట్టంబు[2]గట్టిరప్పుడు
[3]పుణ్యాంగనలు ధవళంబులు పాడిరఁట యెటువలెను.

ధవళములు.

శ్రీరాముఁడు గుణధాముఁడు వారిజదళలోచనుఁడు
శూరత రావణు[4]గూలిచి నారీమణిఁ దేవలయుఁ[5]

శోభానామే.

రామునికృప కపిరాజ్యము క్షేమంబునఁ బాలించి
శ్రీమంతుఁడు సుగ్రీవుఁడు భూమండలి పొగడొందెఁ. శో.
సంగరవిజయముతో నుప్పొంగెడు సుగ్రీవునకు
సంగతిగా యువరాజై యంగదుఁడిలఁ [6]బొంపొందెఁ. శో.

---

1. గ. త్రిభంగులు -చ. అనువులు -ఛ. వత్సరేకులు 2. ఘ. గట్టిరాసమయంబున సతులు ఆరతులొసంగి ధవళఁబులు 3. గ. పురకాంతలు 4. గ. గెలిచియు 5. ఖ.యం దీచరణముమాత్రమే కలదు. 6. ఘ. ఛ. పొగడొందుస్.

వ. అప్పుడు సుగ్రీవుండుఁ సకలవానరసమేతంబుగాఁ గానుకలు గొంచు రామచంద్రుని సేవింపవచ్చు [1]నప్పు డగ్గిరిప్రాంత్యంబుననున్న చెంచెతలు ఏలలు పాడిరట యెటువలెను.

ఏలలు.

భానువంశమునఁ బుట్టి
దానవకామినిఁ గొట్టి
పూని మఖము నిర్వహింపవా, ఓ రామచంద్ర.
మౌనివరులు సన్నుతింపంగాన్
రాతినాతిఁజేసి పురా
రాతి చేతి విల్లు విఱిచి
భూతలేంద్రులెల్ల [2]మెచ్చఁగా, ఓ రామచంద్ర.
సీతను వివాహమాడవా
పరశురాము భంగపఱిచి
భరతునకు రాజ్యమిచ్చి
[3]గురుఁడు పనుప నడవికేఁగవా ఓ రామచంద్ర.
సురలు భూసురులు మెచ్చఁగా
పాపజాతి సుర్పనాతిఁ
గోపగించి ముక్కు [4]చెక్కి
యేపునను ఖరుని ద్రుంచవా, ఓ రామచంద్ర.
చూపు [5]నిల్పి మృగము నేయవా.

1. నప్పుడు నగరప్రాంత్యంబున 2. ఖ. పొగడఁగా. ఘ. చూడ 3. గ. ఘ. గురుని పనుపున 4. జ. ఝ. గోసి. 5. ఛ. దప్పి.

దేవుఁడని తెలియలేక
[1]కావరించి వాలి సచ్చె
దేవ ! నీతో నిగ్రహించిన ఓ రామచంద్ర.
రావణునికి నిదే పాటు[2]గా.

వ. [3]అంత సుగ్రీవుండు రామచంద్రునిం జేరవచ్చి [4]కానుకలొసంగి సాష్టాంగదండప్రణామంబు చేసి యేమని వినుతించు చున్నాఁడు.

[5]సీ. దండంబు శార్ఙ్గకోదండమండిత హస్త
దండంబు వైకుంఠధామ నిత్య
దండంబు కుండలీంద్ర సుమౌక్తిక చ్ఛత్ర
దండంబు దుర్జనఖండదేవ
దండంబు వారాశి దర్పసాహసజైత్ర
దండంబు దశరథతనయ వీర
దండంబు మౌనీంద్ర తతినిత్యపోషక
దండంబు యిందిరాధామవక్ష[6]

గీ. దండ మినవంశజలనిధి తారకేశ
దండమఘహార యాతతధవళకీర్తి
దండమౌనీకు లోకేశధవళనయన
దండమని కేలు మొగిచె నా తపనసుతుఁడు.

---

1. కావరమున 2. క. పాటుగా. 3. క. ఖ. ఘ. అయ్యవసరంబున. ఛ. అనుచున్నసమయంబున. 4. ఘ. కానుకలు సమర్పించి. 5. ఖ. ఘ. ఈపద్యము లేదు. 6 గ. వత్స.

[1]జంపె.

[2]అరిభయంకరరామ అమితగుణసంసీమ
కరుణాభిరామ శ్రీ కాకుత్స్థరామ
రవికులాంబుధిసోమ రాజకులసుత్రామ
రవికోటిసముధామ రామాభిరామా.

వ. అని సన్నుతించి రాఘవేశ్వరా యీరిచ్చోట నుండ నేమిటికిఁ గిష్కింధకు వేంచేయుండని పలికిన [3]రాఘవేంద్రుండు సుగ్రీవునితో నేమనుచున్నాఁడు.

ద్విపద. వనజాప్తనందన వనవాసమునకుఁ
జనుదెంచి మునివృత్తిఁ జరియించుచుండి[4]

---

1. ఖ. రచ్చతాళం 2. రేకులు జ. ఝ
రమణీయలోకాభిరామా, రామా
రామ రవికులజలధిసోమా
విమల పూజితనామ రామా
సమరమున రౌద్రాభిరామా
శ్యామసుందరకీర్తిదామా రామ
శరణయ్య లోకాభిరామా.

3. ఘ. రఘుపతి 4. ఛ. మేము.

పట్టణంబులకు భూపతుల చందమున
[1]నెట్టు రావచ్చు నీవెఱుఁగవే నీతి
వానకాలము వచ్చె వైరులమీఁదఁ
[2]బూని కయ్యముసేయఁ బోఁగూడ దిపుడు
మా తమ్ముఁడును మేము మాల్యవంతమునఁ
బ్రీతినుండెదము సుగ్రీవ [3]నీ వేఁగి
యీ నాల్గునెలలును నెలమిఁ గిష్కింధ
లోనుండి వర్షంబు[4]లోఁ బడునపుడు
ననుదెమ్ము వానర[5]సైన్యంబుతోడ
[6]నని, భానుసుతుఁ బంపి యనుజుండుఁదాను

1. క. ఖ. గ. ఘ. క. జ. ఝ. నెట్టుగా రావచ్చు నెఱుఁగవా నీతి.
2. క. పూనికయ్యమునకుఁ బోవంగ రాదు. ఘ. ఛ. పూనికిమీరంగఁ బోవరా దగదు. జ. పూనికమీరఁగఁబోవంగ రాదు. ఖ. ఝ. పూనిక మీరంగ బోవరాదింక. 3. ఖ. వినుమోయి 4. ఘ. చ. లోఁబడినపుడె. 5. క. ఝ. సహితంబుగాగ, 6 జ. 'ననపుడు సుగ్రీవుఁ డతిభక్తితోడ

మనుజేశుపాదపద్మములకు మ్రొక్కి
యెనయఁ గిష్కింధకు నేతెంచి యంతఁ, (క. ఖ.) ప్రేమ.
దారాసమేతుఁడై తరుణులు గొలువ
సారంబుగా వేడ్క సలుపుచునుండె.

మనుజేశ్వరుఁడుపోయి మాల్యవంతమున
[1]కిన తనూజుండు కిష్కింధ కేతెంచి
[2]తారాసమేతుఁడై తరుణీకృతోప
చారుఁడై వేడ్కలు సలుపుచు నుండె.

3

---

1. ఘ. కినజుఁడు కిష్కింధ కేతెంచి పిదప. ఛ. కేతెంచి ప్రీతి.

2. ఝ. తారాసమేతుఁడై తనరినిత్యోప
చారంబులను వేడ్క సలుపుచునుండె.
ఘ. చారంబు వేడ్కతో సలుపుచునుండె.

3. క. మంగళం. త్రిభంగులు.

ఇందిరావరునకు నిభభయహరునకు
కందర్ప గురునకు కల్యాణం
సుందరబాహునకు సురుచిరదేహునకు
కందర్ప గురునకు కల్యాణం
దినకరకులునకు దీనమందారునకు
ఘన నిభ గాత్రునకు కల్యాణం.

ద్విపద. అని సమస్తాసురారాతికదంబ
వినమిత నిజభుజా విక్రముపేర
సురుచిర ప్రార్థనా సుభగంభవిష్ణు
వరహావతార శ్రీ వాసునిపేర
నాతతార్చన లాలనాతిశయాళు
భీతరక్షణుపేర స్పృహయాళుపేర
నిగమగోచరుపేర నిఖిలలోకేశుఁ
డగు కందుకూరి జనార్దనుపేర
నంకితంబుగఁ గాళికాంబాప్రసాద
సంకలితకవిత్వ చాతుర్యధుర్య
తావర్య (ద్య) పెదలింగ నార్యతనూజ
కోవిద స్తవనీయగుణ రుద్రధీర
విరచిత సుగ్రీవవిజయాభిధాన
కరుణభాసుర యక్షగానప్రబంధ
మాచక్రవాళశైలావనియందు
నా చంద్రతారార్కమై యొప్పుఁగాత.

క.
ఖ.
గ.
ఘ.
చ.
ఛ.
} ఇవి మదరాసు ప్రాచ్యలిఖితపుస్తకభాండాగారములోని ప్రతులు.

జ.
ఝ.
} ఇవి ఆంధ్రసాహిత్యపరిషత్ప్రతులు.

ఘ. సాధుపాఠములుగలది.

ఛ. తప్పుల తడక.

218

49

# తప్పొప్పులపట్టిక.

| పుట. | పంక్తి. | తప్పు. | ఒప్పు. |
| --- | --- | --- | --- |
| 7 | 18 | మేలుపొందఁగ | మెలుపొందఁగా |
| 11 | 11 | బాయంగఁగలున | బాయఁగఁగలన |
| 22 | 4 | నెంతవాఁడవు | నెంతవాఁడను |
| 20 | 3 | మడంగుట | మడఁగుటకు |
| 22 | 12 | చాఁటున | చాటున |
| 22 | 14 | బిలచిన | బిలిచిన |
| 24 | 2 | మూఁపులు | మూపులు |
| 28 | 1 | నిశ్శ్వసముఃల్ | నిశ్వాసముల్ |
| 28 | 6 | శిరమిదే | శిరమిదె |
| 33 | 1 | సురేంద్రునకు | సురేంద్రునకునున్ |
| 36 | 11 | బాలకుండఱయ | బాలకుండరయ |
| 40 | 6 | బంగారుపట్టము | బంగరుపటము |

౯౦

# రాధామాధవము.

ఆంధ్రభోజుడని ప్రసిద్ధిగాంచిన శ్రీకృష్ణదేవరాయలచే రాధామాధవుడని బిరుమునొందిన చింతలపూడి ఎల్లయార్యునిచేరచియించబడిన ప్రబంధరాజము. ఈమహాకవి కృష్ణరాయల యాస్థానమునకు వచ్చినప్పుడు, అల్లసాని పెద్దనార్యుఁడు తగరు తొగరు, వగరు, నగరు శబ్దములను ప్రాసస్థానములయందుంచి భారత, భాగవత, రామాయణపరములుగా పద్యములను చెప్పుమనగా, నతిమనోహరములగు పద్యములను నాశువుగా చెప్పి, ప్రభువును, సభ్యులను మెప్పించిన వాఁడు.

ఈగ్రంథమందలి రాధ స్వీయగాని పరకీయకాదు. చక్కని వర్ణనములతో శృంగార రసముపొంగి పొరలునట్లు రచింపబడినది. పండితులనేకులు, దీని ప్రాశస్త్యమును, పొగడియున్నారు. పింగళి సూరనార్యునిచే రచింపబడిన ప్రభావతీప్రద్యుమ్నమున కీగ్రంథము మార్గదర్శకమని విమర్శకాగ్రేసరులగు నడకుదుటి వీరరాజుగారు ఈగ్రంథపీఠికలో వ్రాసియున్నారు.

క్రౌనుసైజు 400 పేజీలు

చక్కని క్యాలికోబయిండు

వెల రు **1–8–0** పోస్టేజిగాక

వలయువారు

**జమీందారు కపిలేశ్వరపురము.**

తూర్పుగోదావరిజిల్లా

అని వ్రాయవలయును.

## మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

| | |
|---|---|
| పుస్తకం సంఖ్య | AOUA103B108 |
| పుస్తకం పేరు | సుగ్రీవవిజయము |
| తారీఖు | 31 December 2025 |
| ముందు అట్ట | NO |
| వెనుక అట్ట | NO |
| మొత్తం పేజీలు | 77 |
| పెద్ద సైజు పేజీలు | NO |
| ఖాళీ పేజీలు | NO |
| లేని పేజీలు | NO |
| తయారు చేసినది | Bhargavi |
| పేజీలు విడదీసినది | Likhitha |
| స్కాన్ చేసినది | Ch Naga Suvarna |
| పరీక్ష చేసినది | SARANYA |
| పేజీలు సరిచూసినది | |
| బైండింగు చేసినది | |
| ప్యాకింగు చేసినది | |
| పరిస్థితి | good |